teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 89 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 21 జూలై 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## ఎట్టకేలకు విడుదలైన నీట్ యూజీ ఫలితాలు

### పరీక్ష కేంద్రాల వారీగా నీట్ యూజీ ఫలితాలు



న్యూ ఢిల్లీ, జులై 20 (తీన్మార్ న్యూస్): ఎట్టకేలకు నీట్ యూజీ ఫలితాలు విడుదలయ్యాయి. పరీక్ష కేంద్రాల వారీగా నీట్ – యూజీ ఫలితాలు విడుదల చేశారు ఎన్టీఏ అధికారులు. ఫలితాలు ఇప్పుడు అధికారిక నీట్ యూజీ 2024 వెబ్ సైట్ లో అప్ లోడ్ చేశారు. నీట్ యూజీ పరీక్షలో అవకతవకలు జరిగాయంటూ దాఖలైన 40కిపైగా పిటిషన్లపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఇటీవల విచారణ చేపట్టింది. దీంతో నీట్ యూజీ ఫలితాలను నగరాలు, పరీక్ష కేంద్రాల వారీగా విడుదల చేయాలని ఎన్టీఏ ను సుప్రీంకోర్టు ఆదేశించింది. మిగతా కేంద్రాలతో పోలిస్తే అనుమానిత పరీక్ష కేంద్రాల్లో రాసిన వారికి ఎక్కువ మార్కులు వచ్చాయా.. లేదా అని తెలుసుకోవడానికే ఈ జాబితాను కోరుతున్నామని తెలిపింది. ఈమేరకు. నీట్ యూజీ ఫలితాలను కేంద్రాల వారీగా విడుదల చేసింది ఎన్టీఏ.






# విద్యా వ్యవస్థపై ఫోకస్

### ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం

- సమూల ప్రక్షాళనతో పాటు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం
- ఇప్పటికే టీచర్ల రిక్రూట్‌మెంట్ కోసం కసరత్తు
- త్వరలోనే విద్యా కమిషన్‌ను ఏర్పాటు
- వీసీల నియామకం మొదలు
- గ్రామాల్లో స్కూళ్ళ ఏర్పాటు
- అనేక అంశాలపై సిద్ధమైన రోడ్ మ్యాప్




**పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో దెబ్బతిన్న విద్యా వ్యవస్థను గాడిలో పెట్టడంపై దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం సమూల ప్రక్షాళనతో పాటు విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలని భావిస్తున్నది. ఇప్పటికే టీచర్ల రిక్రూట్‌మెంట్ కోసం కసరత్తు మొదలైంది. త్వరలోనే విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసి యూనివర్శిటీలకు వైస్ చాన్సెలర్ల నియామకం మొదలు గ్రామీణ ప్రాంతాల్లో స్కూళ్ళను నెలకొల్పడం వరకు అనేక అంశాలపై రోడ్ మ్యాప్ సిద్ధం చేసింది.**

తెలంగాణ బ్యూరో, జులై 20 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో పలువురు విద్యాధికులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో విద్యారంగంలో తీసుకురావాల్సిన మార్పులపై లోతుగా సమీక్ష జరిగింది. వారి అభిప్రాయాలను పరిగణనలోక తీసుకున్న సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు వీలైనంత

మిగతా 2 లో




## రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చేవారి వివరాల్ని నమోదు చేయాలి

- రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జనరల్ డైరీ పెట్టాలి
- రిజిస్ట్రేషన్ ఉన్నతాధికారులకు హైకోర్టు ఆదేశం
- అధికారులు, ప్రజలకు మార్గదర్శకాలు జారీ

తెలంగాణ బ్యూరో, జులై 20 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జనరల్ డైరీ పెట్టాలి. అందులో రిజిస్ట్రేషన్‌కు వచ్చే ప్రజలు (కక్షిదారులు) వివరాలన్నీ పేర్కొనాలని హైకోర్టు అధికారులను ఆదేశించింది. ఎందుకు వచ్చారు.. ఎప్పుడు వచ్చారు లాంటి వివరాలు నమోదు చేయాలని స్పష్టం చేసింది. రిజిస్ట్రేషన్ సమయంలో వస్తున్న అవాంతరాలను తగ్గించేందుకు అధికారులు, ప్రజలకు హైకోర్టు

మిగతా 2 లో

## సివిల్స్ కు ప్రిపేర్ అయ్యేవారికి ప్రభుత్వ ఆర్థిక తోడ్పాటు

### రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ప్రారంభం

### ఎంపికైన అభ్యర్థులకు 1లక్ష రూ. మేర ఆర్థిక సహాయం



.. వివరాలు 2లో

# రాష్ట్రంలోని పాఠశాలల సమయాల్లో స్వల్ప మార్పులు

### ఉదయం 9గం. మొదలు సాయంత్రం 4.15కి పనివేళల ముగింపు

### ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ

హైదరాబాద్, జులై 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పాఠశాలల వేళలను మారుస్తూ విద్యాశాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రాథమిక పాఠశాలల సమయాలకు అనుగుణంగా ఉన్నత పాఠశాలల సమయాల్లో మార్పు చేస్తున్నట్టు ప్రకటించింది. ఉన్నత పాఠశాల సమయాలను ఉదయం 9.30 నుంచి 9గంటలకు మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం 4.45కి బదులుగా

మిగతా 2 లో






# మూసి అంటేనే.. ముక్కు మూసుకునే పరిస్థితి

### 5ఏళ్లలో ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రం చేస్తాం:సీఎం

### గోపన్ పల్లి ప్లై ఓవర్ ప్రారంభించిన సీఎం

.. వివరాలు 2లో

## నిరుద్యోగులపై ప్రభుత్వం కక్ష కట్టింది : కేటీఆర్

### పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగుల అంశంపై గవర్నర్‌కు వినతి



హైదరాబాద్, జులై 20 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని నిరుద్యోగులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష కట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగుల అంశంపై రాజ్‌భవన్‌లో గవర్నర్ రాధాకృష్ణన్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. గవర్నర్‌తో భేటీ అనంతరం

మిగతా 2 లో

## ఐదేండ్ల తర్వాత ఓట్లు వేసేది పోలీసులు కాదు.. యువకులే

### ఈ విషయం రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలి

### సీఎం రేవంత్ రెడ్డిపై ధ్వజమెత్తిన ఎంపీ ఈటెల రాజేందర్



తెలంగాణ బ్యూరో, జులై 20 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డికి పోలీసులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, కానీ ప్రభుత్వానికి జీ హుజూర్ అన్న అధికారులకు ఏ గతి పట్టిందో పోలీసులు ఒక్కసారి గుర్తుపెట్టుకోవాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వార్నింగ్ ఇచ్చారు. పోలీసులు లాఠీ చార్జ్ చేయొచ్చుని, కానీ ఐదేండ్ల తర్వాత ఓట్లు

మిగతా 2 లో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

### ప్రభాకర్‌రావు, శ్రవణ్ రావులపై రెడ్‌కార్నర్ నోటీసులు జారీ

హైదరాబాద్, జులై 20 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. పరారీలో ఉన్న మాజీ ఐపీఎస్‌లు ప్రభాకర్‌రావు, శ్రవణ్ రావుల మీద రెడ్‌కార్నర్ నోటీసులు జారీ అయ్యాయి. సీబీఐ సాయంతో తెలంగాణ సీఐడీ ఈ

మిగతా 2 లో

## ఈనెల 23న కేబినెట్ సమావేశంకు ప్రభుత్వం నిర్ణయం

### 2024-25 బడ్జెట్, పలు కీలక నిర్ణయాలపై సమావేశంకానున్న కేబినెట్



హైదరాబాద్, జులై 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కేబినెట్ సమావేశం ఈనెల 23న జరుపాలని ప్రభుత్వం నిర్ణయించింది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఉదయం 9 గంటలకు కేబినెట్ సమావేశం సమావేశం నిర్వహించనున్నారు. కేబినెట్ భేటీలో 2024-25పూర్తి స్థాయి బడ్జెట్ కి ఆమోదం

మిగతా 2 లో

## ఉద్యోగుల సాధారణ బదిలీల గడువు పొడిగింపు

### పలు శాఖల్లో గందరగోళంగా మారిన బదిలీల ప్రక్రియ

హైదరాబాద్, జులై 20 (తీన్మార్ న్యూస్): ఉద్యోగుల సాధారణ బదిలీల గడువు ఈనెల 31 వరకు ప్రభుత్వం పొడిగించింది. జులై 5 నుంచి నేటి వరకు బదిలీ ప్రక్రియ జరిగేలా ఈనెల 3న ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, పలు

మిగతా 2 లో

తీన్మార్
తెలుగు దినపత్రిక

# పెరుగుతున్న సోషల్ మీడియా ప్రభావంతో ఈసీకి సవాలే

భారతదేశ ప్రజాస్వామ్య ప్రక్రియకు మూలస్తంభమైన లోక్‌సభ ఎన్నికలు, కఠినమైన రాజకీయ ప్రచారానికి, శక్తివంతమైన ఎన్నికల డైనమిక్స్‌కు దృశ్యకావ్యం. రాజకీయ ప్రచారంలో నైతికతను, ఖచ్చితత్వాన్ని నిర్ధారించడం, భారత ఎన్నికల కమిషన్ ఎదుర్కుంటున్న అతి పెద్ద సవాళ్లు. డిజిటల్ ప్రభావం పెరిగేకొద్దీ, ఎన్నికల ప్రక్రియ సమగ్రతను కాపాడుకోవడంలో, రాజకీయ ప్రయోజనాల కోసం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల దుర్వినియోగాన్ని అరికట్టడంలో ఎన్నికల సంఘం పాత్ర కీలకం. ప్రకటనల ఖర్చును పర్యవేక్షించడం, కంటెంట్‌ను ధృవీకరించడం, న్యాయమైన పారదర్శక ఎన్నికల వాతావరణాన్ని పెంపొందించడానికి రూపొందించిన మార్గదర్శకాలకు అన్ని పార్టీలు కట్టుబడి ఉండేలా చూసుకోవడం కూడా ఇందులో భాగమే. 2024 సార్వత్రిక ఎన్నికల కోసం దేశం సిద్ధమవుతున్న సమయంలో, సాంప్రదాయక ఆన్-ది-గ్రౌండ్ ప్రచారాలు ఇంకా డిజిటల్ వ్యూహాల ప్రభావం కొత్త ఎత్తులకు చేరుకుంది. పొలిటికల్ అడ్వర్టైజింగ్ అనేది అభ్యర్థులు ప్రజలకు చేరువ అవ్వాలని చేసే ప్రయత్నం. ముఖ్యంగా ఏమి చేయబోతున్నాం, ఎలా చేయబోతున్నాం అనే విషయాలు ప్రజలకు తెలియజేయడం ఇందులో భాగమే!! ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఓటర్లను ప్రభావితం చేయడానికి సాధారణంగా ప్రకటనలను ఉపయోగిస్తారు. ముఖ్యంగా తమకే ఓటు వేయమని ఓటర్లను కోరుతూ ఉంటారు. తమకు అనుకూల మైన అంశాలను మాత్రమే కాకుండా.. ప్రత్యర్థి చేసే పనులపై వ్యతిరేకత తీసుకుని రావడానికి కూడా ప్రయత్నిస్తారు. గతంలో, రాజకీయ పార్టీ ప్రచార ప్రకటనలు న్యూస్ పేపర్ ప్రకటనలు, బిల్‌బోర్డ్‌లు, బ్రోచర్‌లు, రేడియో, టీవీ ప్రకటనలు, ఈ మెయిల్‌ల రూపంలో ఉండేవి. అయితే ఇటీవలి సంవత్సరాలలో సోషల్ మీడియాను రాజకీయ ప్రచారం కోసం ఎక్కువగా ఉపయోగిస్తు న్నారు. అన్ని ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ప్రచారాలను నిర్వహించేందుకు బలమైన సోషల్ మీడియా బృందాలను తయారు చేసుకున్నాయి. భారతదేశం ప్రపంచంలోని అతిపెద్ద ఇంటర్నెట్ వినియోగదారులలో ఒకటి. మిలియన్ల మంది ఓటర్లతో కనెక్ట్ కావడానికి రాజకీయ పార్టీలు, సోషల్ మీడియా, ఇంకా ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఎక్కువగా ఉపయోగించుకున్నాయి. ఎన్నికల ప్రచార వ్యూహాలలో, రాజకీయ కథనాలను రూపొందించ డంలో, వాటిని వ్యాప్తి చేయడంలో, ఇంకా ఈ డిజిటల్ యుగంలో సోషల్ మీడియా, ఆలోచనల-ఆదర్శాల యుద్ధభూమిగా మారుతోం ది. జనవరి నుంచి ఏప్రిల్ వరకు ఆంధ్రప్రదేశ్ ఇంకా తెలంగాణలో రాజకీయ ప్రకటనల డేటాను, మెటా యాడ్ లైబ్రరీ నుండి సేకరించాము. మా అధ్యయనం డేటాబేస్ జాబితాలోని మొదటి 10 పేజీలపై దృష్టి సారించి, ఃఏఖ, కాంగ్రెస్, వైసీపీ అనుకూలంగా ప్రకటనలను ప్రదర్శించే అనధికారిక పేజీలను ఫిల్టర్ చేసి, ఎంగేజ్‌మెంట్ ఆధారంగా ఈ పేజీల నుండి పోస్ట్‌లను వేరు చేసి, ఒక మిలియన్ కంటే ఎక్కువ ఇంటరాక్షన్‌లు ఉన్నవాటిని శాంపిల్ చేసాము. మెటా యాడ్ లైబ్రరీ అనేది యాడ్ పారదర్శకత కోసం సమగ్రమైన, శోధించదగిన డేటాబేస్. ఖర్చుపై, రీచ్ పై ఇంకా ఫండింగ్ ఎంటిటీలతో సహా మెటా టెక్నాలజీలలో వారు చూసే ప్రకటనల గురించి వివరణాత్మక సమాచారాన్ని వినియోగదారులకు ఇది అందిస్తుంది. సామాజిక సమస్యలు, ఎన్నికలు లేదా రాజకీయా లకు సంబంధించిన ప్రకటనల అదనపు సమాచారాన్ని కూడా అందిస్తుంది, ఈ ప్రకటనలు యాక్టివ్‌గా ఉన్నా లేదా నిష్క్రియంగా ఉన్నా వాటిని ఏడేళ్ల పాటు యాడ్ లైబ్రరీలో నిల్వ చేస్తుంది. టాప్ 100 పేజీలలో ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీలకు సంబంధించిన టాప్ ప్రాక్సీ పేజీల జాబితాను, వారు ఖర్చు చేసిన మొత్తం ఇంకా వాటి ర్యాంకింగ్‌లను చూడండి టాప్ ప్రాక్సీ పేజీలలో, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఇంకా భారతీయ జనతా పార్టీకి అనుబంధంగా పేజీలను మేము గమనించాము. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీకి అనుబంధం ఉన్న టాప్ 4 ప్రాక్సీ పేజీలను, అలాగే భారతీయ జనతా పార్టీతో అనుబంధం ఉన్న ఒక ప్రాక్సీ పేజీని, ప్రకటనలు ఫేస్‌బుక్ పేజీలలోని పోస్ట్‌ల ద్వారా షేర్ అయిన కంటెంట్‌ను మేము సమగ్రంగా విశ్లేషించాము. జూఖీఅఖని రెండవ సారి అధికారంలోకి తీసుకురావడానికి ఎ-ఖంఆ సీఎం జగన్‌తో చాలా సన్నిహితంగా పనిచేసింది. ఈ సమన్వయం అన్ని ప్లాట్‌ఫారమ్‌లలో ప్రణాళికాబద్ధమైన కంటెంట్ ప్రకటన, పంపిణీపై నియంత్రణ, ఒకే రకమైన కంటెంట్ ను ప్రమోట్ చేస్తున్న తెలివైన ప్రచార వ్యూహాన్ని స్పష్టం చేస్తుంది. నాయుడుని విమర్శించడానికి, జగన్ ఎజెండాను ప్రచారం చేయడానికి ఈ ప్రకటన సృజనాత్మక అంశాలను సమర్థవంతంగా ఉపయోగించు కుంటుం 'ప్రశ్నిస్తున్న తెలంగాణ' అనేది ఫిబ్రవరి 12, 2024న క్రియేట్ చేసిన మరో పేజీ. ఈ పేజీలో అత్యధిక సంఖ్యలో కాంగ్రెస్ వ్యతిరేక ప్రకటనలే ఉన్నాయి. నరేంద్ర మోదీ, బీజేపీ పార్టీలకు మద్దతు ఇస్తూ ప్రచారం చేసే ప్రకటనల కంటే ఎక్కువ. ఃఖీూ పార్టీకి వ్యతిరేకమైన కంటెంట్‌తో కొన్ని ప్రకటనలు కూడా ఉన్నాయి. ఈ పేజీ వెబ్‌సైట్‌కి లింక్ చేశారు. ఈ వెబ్‌సైట్ ఏకైక లక్ష్యం కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఉ ండడమే స్వతంత్ర సంస్థల నేతృత్వంలో, ఒక పారదర్శక భాగస్వామ్య ప్రక్రియ ద్వారా, ఆన్లైన్ ప్రకటనలకై నిర్దిష్ట నియామావళిని రూపొందించాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. మెటా ప్రతిస్పందన రాజకీయ పార్టీలు, వాటి ప్రాక్సీ పేజీలు మెటా యాడ్ సిస్టమ్‌ను ఎలా ఉపయోగించుకుం టాయో హైలైట్ చేస్తూ మేము మెటాని సంప్రదించాము, అలాగే ఈ సమస్యపై వారి స్పందనను కోరాము. మెటా ప్రతినిధి ఇమెయిల్ ద్వారా ఇలా ప్రత్యుత్తరం ఇచ్చారు, "మేము ఉల్లంఘిస్తున్నట్లు గుర్తించబడిన ప్రకటనలపై చర్యలు తీసుకుంటాము. మా ప్రమాణాలను పాటించ డంలో పదేపదే విఫలమైతే ప్రకటనదారుపై జరిమానాలు విధించే అధికారం కూడా మాకు ఉంది. ఎన్నికలు లేదా రాజకీయాల గురించి ప్రకటనలను ప్రదర్శించాలనుకునే వ్యక్తులు తప్పనిసరిగా అధికార ప్రక్రియ ద్వారా వెళ్లాలి. మా ప్లాట్‌ఫారమ్‌కు వర్తించే అన్ని చట్టాలకు ప్రకటనదారు లోబడి ఉండి, వాటిని ఉల్లఘిస్తే ప్రకటనదారే బాధ్యత వహించాలి." ఇటీవలి భారత సార్వత్రిక ఎన్నికలలో, అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు డిజిటల్ ప్రకటనలపై ఎక్కువగా దృష్టి సారించాయి.

# జూరాల ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా ఇన్చార్జి కలెక్టర్

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆత్మకూర్, జులై 20 (తీన్మార్ న్యూస్): నారాయణపూర్ ఎగువ నుంచి దిగువకు జూరాల ప్రాజెక్టుకు భారీ వరద నీరు వచ్చి చేరింది. ఈ నేపథ్యంలో నది పరివాహక లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన జూరాల ప్రాజెక్టును అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. సీజన్ వ్యాధుల పట్ల ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా చూడాలని వైద్య సిబ్బందికి ఆయన సూచించారు. అదేవిధంగా అమరచింత మండలం నందిమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని సంపద వనాలు





ఉపాధి హామీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని ఆయన మొక్కలు నాటారు. ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికతను చేసిన అడిషనల్ కలెక్టర్ ఆత్మకూర్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు తాగునీటి వసతి వంటగది మరుగుదొడ్లు అన్ని సౌకర్యాలు ఉండేలా మరమ్మతులు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు వీరి వెంట ఇరిగేషన్ డి ఈ, డిఆర్డిఓ, తాసిల్దార్, ఎంపీడీవో, ఆయా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల రైల్వే పాస్ పునరుద్ధరించాలి

## రైల్వే రాయితీపై పార్లమెంట్లో జర్నలిస్ట్ గళం వినిపించాలి

## ఎంపి మల్లు రవికి వినతి ఇచ్చిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు

మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, జులై 20 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం జర్నలిస్ట్ లకు ఇచ్చే రాయితీ రైల్వే పాస్ మోడీ సర్కార్ కేంద్రంలో అధికారం చేపట్టిన తరవాత రైల్వే పాస్ రాయితీలను రద్దు చేసిందనీ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటి కొండ కృష్ణ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు వాకిట అశోక్ కుమార్ లు కాంగ్రెస్ ఎంపి డాక్టర్ మల్లు రవినీ కలసి వినతి పత్రాన్ని అందజేశారు. శనివారం హైద్రాబాద్ లోని అయన నివాసంలో కలసి జర్నలిస్ట్ ల సమస్యలపై పార్లమెంట్ లో గళం వినిపించాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం నుండి అనాది గా వస్తున్న జర్నలిస్ట్ రైల్వే పాస్ రాయితీ నీ కరోనా సమయంలో భాజపా ప్రభుత్వం



ఎత్తివేసిందని తెలిపారు. నాటి నుండి నేటి వరకు తెలంగాణా వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తరఫున జర్నలిస్టుల రైల్వే రాయితీ లను పునరుద్ధరించాలని కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు అందజేసిన కూడ ఎలాంటి స్పందన లేదని వారు సూచించారు. జర్నలిస్ట్ ల పక్షాన రైల్వే పాసుల రాయితీల పునరుద్ధరణ కోసం పార్లమెంటులో గళం వినిపించాలని వారు డాక్టర్ మల్లు రవి నీ కోరారు.

# అన్నదాతల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

## ఎంమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి నియోజకవర్గం ప్రతినిధి, జూలై 20 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతల అభ్యున్నతి కోసం పాటుపడిందని ఈ క్రమంలోనే రైతు రుణమాఫీ అమలు చేసి అన్నదాతలకు అప్పుల బాధలు తీర్చిందని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండలం తాసిల్దార్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఆయన చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 56 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను 8 మందికి షాది ముబారక్, కళ్యాణం అందజేశారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎంఆర్ఎఫ్ నిధుల మంజూరి కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని నేరుగా వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి,



పెద్దమందడి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, ఖిల్లా గణపురం కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో అధ్యక్షు లు సాయి చరణ్ రెడ్డి, మాజీ జడ్పిటిసి వెంకటస్వామి, రమేష్ గౌడ్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్య రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట స్వామి, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ టైలర్ రవి, నాయకులు మన జిల్లా తిరుపతిరెడ్డి గట్టు యాదవ్ డి శ్రీనివాసులు, అల్వాల్ సుదర్శన్‌రెడ్డి, బాలు, వెంకటయ్య, వివేక్, బాబు రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్

జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనులలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి. ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల, సమీకృత కలెక్టరేట్ భవనాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణ పనులలో వేగం పెంచాలని, అవసరమైతే అదనపు వర్కర్స్ తో షిఫ్ట్ ల వారిగా పనులు చేయించాలని నాణ్యత ప్రమాణాలు లోపించకుండ వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణ పనులు నిర్ణీత కాలంలో డిసెంబర్ మాసంలోపు పూర్తి చేసి అధికారులకు అందించాలని, నూతన కలెక్టరేట్ వచ్చే రహదారి కూడా వేగంగా




పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ములుగు మండల తహసీల్దార్ విజయ భాస్కర్ ఉన్నారు.

# కమిటీలతో కాలయాపన చేయద్దు

## 317 జీఓ బాధిత ఉద్యోగులకు న్యాయం చేయాలి

## పీఆర్టియూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్



హన్మకొండ, జులై 20 (తీన్మార్ న్యూస్): గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన అన్ని శాఖల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు 317 జీఓ వలన తీవ్ర నష్టం జరిగిందని అలాగే స్పౌసే ఉద్యోగులు కూడా అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్య ను ఎన్నికల మేనిఫెస్టో లో కూడా చేర్చడం జరిగిందని, అందుకోసమే ఈ పరిష్కారం కోసం ప్రభుత్వం ఒక సబ్ కమిటీ కూడా వేయడం జరిగింది. కానీ ఆ కమిటీ రేపు మాపు అంటూ కాలయాపన చేస్తుందని,అలా కాలయాపన చేయంకుడా సమస్యను త్వరగా పరిష్కారం చేసి బాధితులను వారి స్వంత జిల్లాలకు బదిలీ చేయాలని పీఆర్టియూ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ శనివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ 317 జీఓ పరిష్కారం కోసం ఒక కమిటీ కూడా వేయడం జరిగిందనీ ఈ కమిటీకి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షులుగా అలాగే మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లు సభ్యులుగా ఉన్నారని వీరు ఈ నెలాఖరులో ఈ సమస్యను పరిష్కారం చేయాలని లేకుంటే ఉద్యోగుల్లో తీవ్ర వ్యతిరేకత వస్తుందని అన్నారు.

# మండలంలో ఫోటో, వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఎన్నిక



ఆత్మకూరు, జులై 20 (తీన్మార్ న్యూస్): అమరచింత మండలంలో శనివారం ఫోటోగ్రాఫర్లు వీడాగ్రాఫర్లు సమావేశం ఏర్పాటు చేసుకొని మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా మంత్రి శీను, మండల అధ్యక్షులుగా కారడి బుచ్చిరెడ్డి, ఉపాధ్యక్షులుగా సౌమ్యరాజు, రవి, ప్రధాన కార్యదర్శి కొంగరి భాస్కర్ ,సహకార దర్శిగా శ్రావణ్ కుమార్, కోశాధికారిగా క్రాంతిని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఫోటోగ్రాఫర్ల మనోగ్రతల గురించి చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో సభ్యులు కొట్టం ప్రతాప్ రెడ్డి, సాలెం రాజ్, జాకీర్, శేఖర్, సంతోష్, శ్రీకాంత్, వెంకటేష్, శ్రీధర్, విజయ్, మహేందర్, మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

## యూత్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సంగేపాగా వంశీ



ఆత్మకూరు, జులై 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో అమల్లోకి తీసుకువచ్చిన సందర్భంగా మక్తల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఆత్మకూర్ పట్టణ అధ్యక్షులు సంగేపాగా వంశీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ చేయడం అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమని అన్నారు. రైతు కండ్లలో ఆనందం చూడడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత దూరమైన వెళ్తుంది ఏమైనా చేస్తుంది రైతు కండలో ఆనందం వస్తే ప్రతి ఇంట్లో దీపం వెలుగుతుంది.ప్రతి ఒక్క రైతు కష్టపడితే దేశంలోని ప్రతి జీవరాశి మన మనుగడకు కొనసాగుతుంది. ఈ దేశానికి రైతే వెన్నెముక రైతే దేశానికి అసలైన రాజు. రైతు అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.

# రుణమాఫీ పేరిట అనవసరమైన లింకులు ఓపెన్ చేయవద్దు

## ఆత్మకూర్ ఎస్సై వి. నరేందర్



ఆత్మకూరు, జులై 20 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ స్థానిక పోలీస్ స్టేషన్లో వి.నరేందర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్థులు ఎదో బ్యాంకు పేరిట వాట్స్ యాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు మరియు పిక్చర్ బ్యాంకు లోగో తో వాట్స్ యాప్ లో ఏపీకే ఫైల్స్ పంపిస్తున్నారు. దీన్ని ఇన్స్టాల్ చేస్తే మన వాట్స్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుంది, అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మెసేజ్ వెళ్ళున్నది. దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే / ఫోన్ పే మరియు యూపీఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారు. ట్రేండింగ్ లో వున్న టాపిక్ ద్వారా ఏపీకే ఫైల్స్ పంపి డబ్బులు కొట్టేస్తున్నారు. కాబట్టి అందరికి మనవి చేసేది ఏమంటే ఏదయినా ఏపీకే ఫైల్స్ వస్తే మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదు. మీ వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే రిఇంస్టాల్ చేసి రిపోర్ట్ ఆప్షన్ లో రిపోర్ట్ చెయ్యండి. ఎవరైనా ఏదయినా నేరానికి గురి అయితే వెంటనే ఎలాంటి ఆలస్యం చెయ్యకుండా 1930 కీ కాల్ చెయ్యండి లేదా www.cybercrime.gov.in లో రిపోర్ట్ చేయాలని ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ వి నరేందర్ తెలిపారు.

# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై సురేష్



ఆత్మకూర్, జులై 20 (తీన్మార్ న్యూస్): గత రెండు రోజులుగా పడుతున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరచింత ఎస్సై సురేష్ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. చెరువులు, కుంటలు, నదుల వద్దకు వెళ్లరాదని చెప్పారు. కృష్ణ నదికి పై నుంచి వరద నీరు వస్తున్న నేపథ్యంలో నదీతీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పుట్టిలో నది దాటేందుకు, చేపలు పట్టేందుకు వెళ్లరాదని సూచించారు. పురాతన మట్టి ఇల్లలో ఉన్న వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని చెప్పారు.

# కోనో కార్పస్ చెట్లను తొలగించండి

**బీసీ ఉద్యమకారుడు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు బహిరంగ లేఖ**



పాలకవీడు, జూలై 20 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న కోనో కర్పస్ చెట్లు తొలగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేసిన బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళధనుంజయ నాయుడు అనంతరం పాలకవీడు మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ దీని పేరు కోనో కార్పస్ మొక్క అని లేదా దుబాయ్ టేకు అని కూడా పిలుస్తారని ఈ మొక్క మానవ మనుగడతో పాటు జీవకోటికి కూడా అత్యంత ప్రమాదకరమైన మొక్క అని, ప్రపంచంలోని అన్ని దేశాలలో ఈ మొక్కను ధ్వంసం చేశారని ఈ మొక్క యొక్క పుప్పొడి పీల్చుకుంటే ఊపిరితిత్తులు రాయిలాగా మారిపోయి మనుషులు మరియు జంతువులు చనిపోతాయని, ఈ మొక్కలపై ఎటువంటి పక్షులు వాలవని కనీసం చీమలు కూడా పాకవని, అలాగే ఎటువంటి జంతువులు తినవుఅని అంతేకాక కలప ను వంట చెరుకుకి వాడితే ఊపిరితిత్తులకు క్షయ వ్యాధి వస్తుందని నిర్ధారణ అయిందని, గత తెలంగాణ ప్రభుత్వం ఇతర దేశాల నుంచి తెప్పించి వందల కోట్ల రూపాయలు వెచ్చించి రాష్ట్రవ్యాప్తంగా రోడ్లకు ఇరువైపులా నాటించిందని అన్ని ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో మరియు ప్రజలు ఎక్కువ సంఖ్యలో గుమి కూడే దేవాలయాలు మందిరాలు మసీదుల వద్ద ఇబ్బడి ముబ్బడిగా ప్రజాధనంతో నాటించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టారని, గత రెండు సంవత్సరాలుగా అనేక సందర్భాలలో కోనో కార్పస్ చెట్లను తొలగించాలని ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ వారి చెవికి ఎక్కడం లేదని, కనీసం ఈ ప్రభుత్వం అయినా కోనో కార్పస్ చెట్లనుతొలగించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఆయన కోరారు. ఆయన వెంట బీసీ హక్కుల సాధన సమితి నాయకులు రావుల సత్యం ఉన్నారు.

# గోదావరి నీటి ఉధృతి పెరిగింది

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

**జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**అధికారులకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ**



ములుగు, జులై 20 (తీన్మార్ న్యూస్): గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఇతర రాష్ట్రాలు కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి పొంగిపొర్లుతున్నాదని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వరదల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అప్రమత్తంగా ఉండేందుకు సూచనలు సలహాలు చేశారు. లోతట్టు గ్రామాలతో పాటు వరద ముప్పు గురైన గ్రామాలలోని గర్భిణీ స్త్రీలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వైద్యశాఖ అధికారులు ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉన్న గృహాల వారిని వారి ఇండ్లను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారుల ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలని సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని ఆయన కోరారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలోని చెరువులు, కుంటలు, సరస్సులలోకి చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు చేపల కోసం వెళ్ళవద్దని, పొంగి పొర్లుతున్న వాగులు వంకలు, జలపాతాల వద్దకు వారి ఆనందం కోసం సెల్ఫీలు తీయడానికి వెళ్లవద్దని అన్నారు. పై రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ఉధృతి పెరిగిందని, జిల్లాలోని ఏజెన్సీ మండలాలకు సంబంధించిన ప్రజలు వాగులు వంకలు దాటడానికి ప్రయత్నించవద్దనితెలిపారు. జిల్లాలో ఎలాంటి విపత్తు ఎదురైన జిల్లా యంత్రంగం అప్రమత్తంగా ఉందని, అన్ని శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకొని ఉండాలని సూచించామని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నె%శీ% 6309842395. 08717-293246 లేదా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 7109 ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు. జిల్లా ప్రజలందరూ ఈ వర్షా కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు గడ్డం యలమంచమ్మ

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి**



గరిడేపల్లి, జూలై 20 (తీన్మార్ న్యూస్): నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజల సమస్యలపై ఎర్రజెండా నాయకత్వంలో పోరాడిన యోధురాలు కామ్రేడ్ గడ్డం యలమంచిమ్మ అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ గడ్డం లక్ష్మి నరసయ్య భార్య గడ్డం యలమంచమ్మ సంతాప సభ యానాల సోమయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి అనంతరం జరిగిన సభలో ఆయన ఆయన మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తన భర్త గడ్డం లక్ష్మినారాయణ ప్రత్యక్షంగా పాల్గొనగా ఆయనకు చేదోడు వాదోడుగా ఉంటూ ఆ పోరాటంలో పాల్గొన్న వారికి భోజనాలు పంపుతూ ఆ పోరాటానికి ఆమె పరోక్షంగా సహాయ సహకారం అందించడం జరిగింద అన్నారు వెలిదండ గ్రామంలో ఆనాడు జరిగిన దాడులు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా గ్రామంలోని మహిళలను కూడగట్టి భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించిన గొప్ప వ్యక్తి ఆమె అన్నారు వెలిదండ గ్రామంలో సిపిఎం పార్టీ అభివృద్ధికి భార్యాభర్తలు ఇద్దరు కృషి చేశారని అన్నారు నమ్మిన సిద్ధాంతం కొరకు కమ్యూనిస్టు పార్టీలో సభ్యుడుగా ఉంటూ కమ్యూనిస్టు ఉద్యమంలో కొనసాగుతూ తుది శ్వాస విడిచారని అన్నారు సమాజంలో కొంతమంది మాత్రమే చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం ఉంటారని అట్లా ఉన్న వారిలో గడ్డం ఎలమంచెమ్మ ఒకరు అని అన్నారు. వారి యొక్క ఆశయాన్ని ముందుకు తీసుకుపోయినప్పుడే ఆమెకు ఘనమైన నివాళి అర్పించిన వాళ్ళం అవుతావని అన్నారు. ఈ సంతాప సభ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు పారేపల్లి శేఖర్ రావు దుగ్గి బ్రహ్మం జిల్లా కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్ ధనియాకుల శ్రీకాంత్ ఎం. ముత్యాలు సిహెచ్ నరసయ్య రిటైర్డ్ ఉపాధ్యాయులు బంగారయ్య వెలిదండ శాఖ కార్యదర్శి కాశయ్యమండల కమిటీ సభ్యులు బోయిళ్ళ అర్జున్ బిక్షం నాయకులు వెంకటయ్య నందిగామసైదులు మాజీ సర్పంచి రావులపెంట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణను ముంచెత్తుతున్న వానలు

హైదరాబాద్, తెలంగాణలోని అన్ని జిల్లాలకు మోస్తరు నుంచి భారీ వర్షాలు పడేఅవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ సూచించింది. దక్షిణ ? ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. మధ్య ట్రోపోస్ఫియర్ వరకు ఆవర్తనం విస్తరించింది. జైసాల్మయిర్, కోట, గుణ, కళింగపట్నం గుండా వెళుతూ మధ్య బంగాలఖాతం వరకు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఋతుపవన ద్రోణి కొనసాగుతుంది. గాలి విచ్చిన్నతి 20 డిగ్రీల ఉత్తర అక్షాంశం గుండా సగటు సముద్ర మట్టానికి 3.1 కి. మీ. నుండి 5.8 కి. మీ ఎత్తు మధ్యలో కొనసాగుతుంది. దీంతో రాగాల రెండు మూడు రోజులలో రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు, అక్కడ అక్కడ భారీ వర్షాలు కొన్ని కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులుతో గంటకు 30 నుండి 40 కి. మీ మేర, అప్పుడప్పుడు 50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ఉమ్మడి.. ఆదిలాబాద్, హైదరాబాద్, నిజామాబాద్, మెదక్, వరంగల్, నల్లగొండ, కరీంనగర్,రంగారెడ్డి, సంగారెడ్డి, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాకు వర్ష సూచన జారీ అయ్యింది. ఇక రాగాల 24 గంటలలో హైదరాబాద్ నగర వ్యాప్తంగా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది.రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారుల కీలక సూచనలు.. అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరికలు జారీభద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట పెద్దవాగుకు పెద్ద ఎత్తున వరద రావడం వల్ల గేట్లు ఎత్తడంతో దిగువ భాగంలోని గ్రామాల రైతులు వరద నీటిలో చిక్కుకున్న సంఘటనకై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఎస్పీ, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సహాయ పునరావాస చర్యలను సమీక్షించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో సీఎస్ మాట్లాడుతూ.. ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రాణనష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పెద్ద వాగుకు చెందిన మూడు గేట్లు ఎత్తడంతో సమీపంలోని నాలుగు గ్రామాలలోకి వరద నీరు ఒక్క సారిగా చేరడంతో వ్యవసాయ భూముల్లో నీటిలో చిక్కుకున్న 28 మందిని రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ బృందాలు రెండు హెలికాప్టర్ల సహాయంతో రక్షించి సురక్షింత ప్రాంతాలకు తరలించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు మరో 20 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికీ ఎన్డీఆర్ఎఫ్, రాష్ట్ర రెస్క్యూ బృందాలు సహాయ పునరావాస కార్యక్రమాలలో నిమగ్నమై ఉన్నాయని అన్నారు. గుమ్మడివెల్లి, కోయగూడెం, కొత్తూరు, గాజులపల్లి గ్రామాల ప్రజలను పునరావాస శిబిరాల్లోకి తరలించే ప్రక్రియ కొనసాగుతుందని కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు అత్యంత ప్రధానమని, సహాయ పునరావాస కార్యక్రమాలకు సంబంధించి హైదరాబాద్ నుంచి ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్న అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సీఎస్ స్పష్టం చేశారు. పరిసర గ్రామాల్లోని చెరువులు, కుంటలు తెగకుండా ముందస్తు చర్యలను చేపట్టాలని జిల్లా యంత్రాంగానికి సూచించారు. భారీ వర్షాలు, వరదల వల్ల సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించినట్లు డీజీపీ జితెందర్ తెలిపారు. భారీ వర్షాల వల్ల ఒక్కసారిగా 40 వేల క్యూసెక్కుల వరద రావడంతో గేట్లు ఎత్తాల్సివచ్చిందని, ప్రస్తుతం వరద తగ్గిందని నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా వివరించారు

# ముదిరాజులను బీసీ డి నుంచి బీసీ ఏలోకి మార్చాలి



వరంగల్, జులై 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్, ఎన్ఆర్ఐ విభాగం రాష్ట్ర ఇంచార్జ్ శానబోయిన రాజ్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు జినుకల కొమ్మాలు ముదిరాజ్ ఆధ్వర్యంలో నర్సంపేట మండలం తహసీల్దార్ కి మెమోరాండం సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మైనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా అభయహస్తంలో భాగంగా ముదిరాజులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జివో నెం 15 తేదీ 19-02-2009 లో ముదిరాజ్/ముత్తరాశి/తెనుగోళ్లు బీసీ-డి నుండి బీసీ-ఎ లోకి పునరుద్ధరణ చేసి తక్షణమే దానిని బీసీ ఎ లోకి మార్చడం జరగాలి. ప్రభుత్వం ముదిరాజులకు ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లలకు బదులు నగదు బదిలీ చేస్తే ముదిరాజులకు ఉపయోగకరంగా ఉంటుందని ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు కేటాయించాలని, చెరువులు కుంటల పై ముదిరాజులకు సంపూర్ణ హక్కులు కేటాయించాలని కోరుతూ ముదిరాజులకు రాజకీయంగా ప్రాతినిధ్యం పెంపొందించేందుకు త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు స్థానం కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య, జిల్లా యూత్ అధ్యక్షుడు పోలు అమర్ చంద్, నర్సంపేట మండల అధ్యక్షులు నూనె నర్సయ్య, దుగ్గొండి అధ్యక్షుడు పల్లె రమేష్, చెన్నారావుపేట అధ్యక్షుడు విజయరామరాజు, పట్టణ నాయకులు నాయిని వేణుచంద్, మౌటం రవి, వేమ స్వామి, బొల్ల స్వామి, కొలువుల వెంకన్న, పోలబోయిన కట్టయ్య, దండు రవి, అల్లే రాజు, గడ్డం నర్సయ్య, పెండ్యాల భిక్షపతి, స్వామి, భీమగాని మల్లయ్య, ముత్యాల స్వామి, మండల రాజమౌళి, మత్స్యశాఖ సొసైటీ బాధ్యులు, వివిధ గ్రామాల పెద్దమనుషులు పాల్గొనడం జరిగింది.

# ప్రణీత్ హనుమంతుపై గంజాయి కేసు

హైదరాబాద్, యూట్యూబర్ ప్రణీత్ హనుమంతు మరిన్ని చిక్కుల్లో పడ్డాడు. తండ్రికూతురు బంధంపై అసభ్యకర రీతీలో కామెంట్స్ చేసినందుకు ఇప్పటికే ప్రణీత్‌ను హైదరాబాద్ సైబర్ సెక్యూరిటీ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా అతడి డ్రగ్ కేసు కూడ్ బుక్ అయ్యింది. ప్రణీత్ డ్రగ్స్ తీసుకోవడంతోపాటు గంజాయి తాగినట్టు పోలీసులు గుర్తించారు. దీంతో అతడిపై 79,294 బీఎన్ఎస్, ఎన్డీపీఎస్ చట్టాల కింద కేసు నమోదు చేశారు.ప్రస్తుతం ప్రణీత్ చంచల్‌గూడ్ జైలులో ఉన్నాడు. డ్రగ్స్ తీసుకున్నట్టు గుర్తించిన పోలీసులు అతడిని మూడు రోజుల కస్టడీ కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్టు సమాచారం. ఇటీవల ప్రణీత్ హనుమంతు వివాదం రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన సంగతి తెలిసిందే. తండ్రికూతురు వీడియోపై తన స్నేహితుల కలిసి అసహ్యం చేశాడు. అంతేకాదు లైంగిక రీతీలో సంచలన కామెంట్స్ చేశాడు. దీంతో అతడిపై కఠిన చర్యలు తీసకోవాలని కోరుతూ సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ రెండు తెలుగు రాష్ట్రాల సీఎం, డిప్యూటీ సీఎంలను కోరుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. దీంతో ఈ వ్యవహారం ఒక్కసారిగా గుప్పుమంది. సాయి ధరమ్ తేజ్‌కు సపోర్టు చేస్తూ ప్రణీత్‌పై చర్యలు తీసుకోవాలని నెటిజన్లు, సినీ సెలబ్రిటీల నుంచి డిమాండ్స్ వచ్చాయి.దీంతో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ ప్రణీత్ హనుమంతుపై చర్యలకు ఆదేశించారు. దీంతో గతవారం ప్రణీత్‌ను బెంగళూరులో తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హదరాబాద్‌కు తీసుకు వచ్చి అతడిపై పోక్సో చట్టంతో పాటు 67ః, ఎ పలు సెక్షన్ల కింది కేసు నమోదు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. అనంతరం ప్రణీత్‌ను చంచల్‌గూడ్ జైలుకి తరలించారు. ఇప్పటికే వివాదస్పద వ్యాఖ్యలతో జైలు శిక్ష అనుభవిస్తున్న అతడిపై తాజాగా మరో వివాదస్పద కేసులు నమోదు కావడం సంచలనం రేపుతుంది. ప్రణీత్ తరచూ డ్రగ్స్, గంజాయి తీసుకున్నట్టు గుర్తించి కేసు నమోదు చేసిన పోలీసులు ఆ దిశగా విచారణకు అనుమతించాల్సిందిగా కోర్టును కోరినట్టు తెలుస్తోంది. మరి ఈ కేసుకు సంబంధించి మరిన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని.

**ప్రజలు పక్కన పెట్టిన బీఆర్ఎస్ నాయకుల తీరు మారలేదు**

**మాటలతో కడుపులు నింపడం వారికి వెన్నతో పెట్టిన విద్య**

**చేతలతో సాగుతున్న ప్రభుత్వం మాది**

**రానున్న రోజుల్లో పరదర్శకంగా డబల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణి**

**కార్పొరేషన్, విద్య, వైద్యం ప్రధాన అజెండాగా కార్యాచరణ**

**వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**




హన్మకొండ, జులై 20 (తీన్మార్ న్యూస్): పారదర్శకమైన పాలన అందించే దిశగా అడుగులు వేసుకుంటూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెళ్తుంటే తమ స్వార్థ రాజకీయ మనుగడ కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీరుపై హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ 7,8 ఏళ్ల క్రితం నిర్మించిన రెండు పడకల ఇళ్ల నిర్మాణం చేపట్టి ఇన్ని రోజులుగా ఇవ్వని మీరు శనివారం ఎమ్మెల్యే ఆపుతున్నారని విమర్శలు చేయడం సిగ్గు చేటు. ఏజెంట్లను పెట్టుకుని వసులు చేసి చాలా మంది నిరుపేద కుటుంబాలకు అన్యాయం చేశారు. మీ బండారం బయటకు వస్తుందనే నెపంతో ఈ రోజు నేను కారణం అంటున్నారన్నారు ఎమ్మెల్యే. ఎమ్మెల్యే అయినా దగ్గర ఒక్క రూపాయి నిధులు తీసుకు రాలేదు అంటున్నవ్ ఆధారాలతో చూపిస్తున్న. మాడ విధులకు 30కోట్లు నిధులు టెండర్లు జరిగాయి. గౌరవ ముఖ్యమంత్రి నియోజకవర్గ అభివృద్ధి కోసం 10కోట్ల నిధులు కేటాయించారు ఇందులో 7 కోట్లకు ప్రొసీడింగ్ లు కుడా తీసుకుని వచ్చి పనులు జరుగుతున్నాయి. పాండురంగారావు అనే వ్యక్తి గత పాలనలో కెసిఆర్, కేటీఆర్ లతో తిరిగిన అతను వారి హయాంలో కోర్టును ఆశ్రయించి ఆర్ట్స్ కాలేజ్ వెనకాల, భద్రకాలి బండ్ దగ్గర నిర్మాణంలో ఉన్న ఇళ్లను కూల్చివేయాలనీ కేసు వేసింది వీళ్ళే. ప్రస్తుతం జడ్జిమెంట్ వచ్చిన క్రమంలో నేను చేయించాను అని ప్రజల్లో ఒక విష ప్రచారం చేస్తున్న తీరు చాలా సిగ్గుచేటు. రాజేందర్ రెడ్డి ఓట్లు దున్నుకున్నాడు మీ ఇల్లు కూల గోడుతున్నాడు అంటున్నారు. ప్రజలకు తెలియజేస్తున్నా ఎవరి హయాంలో కోర్టుకు వెళ్లారు ఎవరి కనున న్నాల్లో ఈ విద్వాంసానికి తెరాలేపారు ప్రజలు ఆలోచించండన్నారు. ఈ రోజు దొంగే దొంగ అంటున్నారు. సుమారుగా 1200 ఇళ్ల నిర్మాణాలు చేసి పంపిణి ఎందుకు చేయలేదు, నీ ఎజెంటూ లు డబ్బులు తీసుకున్నారు కాబట్టి వాటి వెనక నీ హస్తం ఉంది కాబట్టి పంపిణి చేయకుండా ఉంది వాస్తవం కాదా, కలెక్టర్ ఆధ్వర్యంలో ఇళ్ల పంపిణి కోసం సమీక్షా సమావేశం ఏర్పాటు చేసినమన్నారు. ఈ రోజు నేను రానున్న రోజుల్లో పారదర్శకముగా నిఖార్సైన అర్హులకు అందరి సమక్షంలో పంపిణి చేస్తానన్నారు. పారదర్శకంగా పంపిణి చేస్తా అంటే నీకు ఏంటి భాధ, రైతు రుణమాఫీ లో అన్ని అవకతవకలు అంటున్నా నీకు అసలు వ్యవసాయం గురించి తెలుసా, ముందు మీ హరీష్ రావుని రాజీనామా చేయమని చెప్పు, నీ హయాంలో ప్రపోసల్ పెట్టిన నయింనగర్ బ్రిడ్జి నిర్మాణం ఎందుకు చేపట్టలేదో ప్రజలకు సమాధానం చెప్పు, కనపడిన ప్రతి చోట ఖాబ్జా చేసుకుంటూ పోయిన మీరు ఈ రోజు మహానగర అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉందన్నారు. ఈ రోజు అప్పుల వలయంలో రాష్ట్రం ఉన్న కూడా ప్రజా అభివృద్ధి ఆగకూడదనే దృష్టితో వెళ్తున్నాం, మరిన్ని నిధులు మాకు కావాలని నిన్ననే జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల నుంచి అప్రూవల్ తీసుకుని వచ్చిన, తీరలేని నష్టం, ఓర్చలేనీ పాపాలు చేసి అభివృద్ధికి సహకరించపోగా అధికారం కోల్పోయినా కూడా భూ ఖాబ్జా లు ఆపడం లేదు, ఇప్పటి నుంచి మీ పాపాల చిట్టా ప్రజల ముందు ఉంచుతా, నీ తమ్ముడు ప్రభుత్వ ఉద్యోగిగా 30వేలు కట్టి ఆఫీసర్స్ క్లబ్ లో సభ్యత్వం తీసుకున్నాడు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎం సలహాదారులు అని ఇక్కడ ముగ్గురికి సభ్యత్వం ఇచ్చారు ఇవన్నీ కాదని నిరూపించమన్నారు. నా హయాంలో జరిగే ప్రతి అభివృద్ధి, సంక్షేమం ఆధారాలతో ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచుతా, కోర్టు తీర్పు వలన ఇబ్బంది పడే వారికీ అండగా ఉంటా అధికార యంత్రాంగంతో మాట్లాడి వారికీ న్యాయం చేస్తానన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్, రామ్ ప్రసాద్, పోతుల శ్రీమాన్, విజయశ్రీ రజాలి, ఎంపీ ఆనంద్, మాజీ కార్పొరేటర్ అబూబాకర్ బక్కర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు మీర్జా అజీజుల్లా బేగ్, డాక్టర్ రామకృష్ణ, బంక సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ వ్యవస్థలో స్త్రీయే కీలకం

జనాభాలో సగం
కుటుంబంలో సగం
బాధ్యతలలో సగం
మెరుగైన కుటుంబానికి కీలకము మహిళ.

పురుషుడి మనశ్శాంతికి, సంసార బాధ్యతలు నిర్వహిస్తూ, తోడునీడగా, పిల్లలకు తల్లిగా, అన్నలకు చెల్లిగా, విశిష్టమైన సేవలందిస్తూ అంకితభావంతో ఎన్నో విధాలుగా సేవలు అందిస్తున్నది.

తల్లికి మించిన వారు ఎవరూ లేరని మనం భావించాలి. ప్రతి తల్లి తన శిశువుకు మాటలు నేర్పిస్తుంది. బంధుత్వాలు నేర్పిస్తుంది. నడక నేర్పుతుంది తన బిడ్డ తనంత తానుగా తినడం, నడవడం, మాట్లాడటం నేర్చుకునే వరకు కూడా దగ్గరుండి అన్నీ నేర్పిస్తుంది. ఎన్నో సేవలు చేస్తుంది. తల్లి చేసిన సేవలు ఎవరు చేయరు.

తల్లి ప్రేమ అలాంటిది.

ఇన్ని బాధ్యతలు మోస్తున్న మహిళ ఇంకా పురుషునితో సమానంగా హక్కులు కానీ సమన్యాయం కానీ పొందలేకపోతున్నది.మహిళ ప్రాచీన కాలం నుండి అణచివేతకు గురవుతూనే ఉన్నది. పురుషులు స్త్రీని తమ సొంత ఆస్తిగా భావిస్తారు. ఇక సినిమాలలో స్త్రీ యొక్క వేషధారణ చెప్పనలవి కాదు మగవాడు ఫుల్ సూట్ లో ఉంటాడు కానీ స్త్రీలకు మాత్రం అరకొర బట్టలు, గుడ్డ పీలికలు ధరింపజేసి నృత్యాలు చేయిస్తారు. ద్వంద్వార్థాల మాటలు,అశ్లీల పాటలు ప్రతి సినిమాలో ఉండాల్సిందే.

కొందరు అనుకోవచ్చు పురుషునితోసమానంగా అన్ని రంగాలలో మహిళ ముందుకు వస్తున్నదని ఎంత ముందుకు వచ్చినా మనం గమనిస్తూనే ఉన్నాం నూటికి 90 శాతం మంది మహిళలు ఇంకా అణిచివేతకు గురవుతూనే ఉన్నారు.

ఈ విధంగా చెప్పడం నన్ను మహిళా పక్షపాతి అనుకోవచ్చు కానీ వాస్తవాలు చెబుతున్నాను. నూటికి 10 శాతం మంది మాత్రమే సమాజంలో పురుషులతో పాటు సమానమైన పని చేస్తూ తమ జీవితాలను సరిదిద్దుకుంటున్నారు.

ఉద్యోగం చేస్తున్నస్త్రీలు గృహిణుల కంటే రెట్టింపు బాధను అనుభవిస్తున్నారు. గడప దాటి రోడ్డు మీదికి వస్తుందంటే చాలు మృగాళ్ళ చూపులు తట్టుకొని, ఆఫీసుకు వస్తే అక్కడ కూడా తోటి పురుష సహోద్యోగులు కూడా ఏదో సమయంలో మాట్లాడడానికి, తాకడానికి చూపులు కలపడానికి ప్రయత్నం చేస్తూనే ఉంటారు. ఒకవేళ కాలం తీరి భర్త చనిపోయిన స్త్రీని మరింత వేధింపులకు గురి చేస్తూనే ఉంటారు. భర్త చనిపోయిన స్త్రీ ఈ సమాజంలో బతకాలంటే ఎంతో మానసికస్థైర్యము ధైర్యం ఉండాలి.

అందరూ అలా అని కాదు కొందరు పురుషులు తోటి మహిళలను అక్కచెల్లెలుగా భావించి వారికి సహాయ సహకారాలు అందిస్తుంటారు. అటువంటి వారు చాలా తక్కువ.

ఉద్యోగం చేసే మహిళ ఇంటిలో ఇంకా ఆర్థిక, సామాజిక సమన్యాయం



పొందలేకపోతున్నది. మహిళలు ఉద్యోగం చేయడం, ఇంటి పనులు చేయడం కొందరిని మనం చూస్తూనే ఉన్నాం.

ఇంకా పురుషాధిక్య సమాజం నుండి మనం బయటపడలేదు.

కుటుంబ వ్యవస్థలో స్త్రీయే కీలకమైన వ్యక్తి. ఏ దేశమందైనను, ఏ ప్రాంతమందైనను ఏ కుటుంబాలలోనైనను స్త్రీయే ప్రధాన భూమిక వహిస్తుంది. కొందరు మగవారు ఈ విషయాన్ని గమనించక తమ సేవ చేయడానికే స్త్రీ ఉన్నదని ఆమెను తాళికట్టు తెచ్చింది తనకు తన కుటుంబానికి సేవ చేయడానికి అని పురుషాధిక్య భావనతో ఉంటారు. కొందరు పురుషులు, సంసార రథానికి భార్యాభర్తలు రెండు చక్రాల లాంటి వారని, స్త్రీ పురుషులు సమానమేనని భావిస్తూ స్త్రీని గౌరవభావంతో చూస్తారు. స్త్రీ ఎన్నో బాధల్ని అనుభవిస్తూ, ఎంతో ఓర్పుతో కుటుంబాన్ని, భర్త ఒకవేళ తాగుబోతు, తిరుగుబోతు అయినా భర్తను చక్కదిద్దడానికి, భర్తను మార్చుకోవడానికి ప్రయత్నం చేస్తుంది.

నేటి ఆధునిక ప్రపంచంలో టెక్నాలజీ ఎంత పెరిగినను స్త్రీకి బాధలు తప్పడం లేదు. విపరీతమైన ఒత్తిడితో జీవితం సాగించాల్సి వస్తోంది ఈ విషయాన్ని కొందరు పురుషులు అర్థం చేసుకుంటే స్త్రీకి కొంత వెసులుబాటు ఉంటుంది. కానీ అర్థం చేసుకోని వారైతే ఆమె బాధలు వర్ణనాతీతం.



అడియాల శంకర్.
అధ్యక్షులు,
తెలంగాణ ఎదుర్వ సంఘం

స్త్రీకి ఇంటా బయటా స్వాతంత్ర్యం లేదు దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా ఇంకా జనాభాలో సగం ఉన్న స్త్రీకి ఆర్థిక, స్వాతంత్రం లేదు. చట్టసభలలో కూడా స్త్రీలకు అన్యాయమే జరుగుతున్నది కేవలం కంటితుడుపుగా5, 6 సీట్లు ఇచ్చి అన్ని పార్టీలు చేతులు దులుపుకుంటున్నాయి.

ప్రభుత్వ ఉద్యోగం చేసే స్త్రీ కైనా, కూలికి వెళ్లి,ప్రైవేట్ ఉద్యోగం చేసి సంపాదించినా భర్తను అడిగి మాత్రమే ఖర్చు పెట్టుకోవాలి.

బయటకు వెళ్లి నప్పుడు భర్త అనుమతి లేనిదే వెళ్లరాదు. భర్త వెళ్ళమంటేనే వెళ్లడం జరుగుతున్నది ఇక స్త్రీకి స్వాతంత్ర్యం ఎక్కడ ఉంది?

కొన్ని మతాలు గోషా పద్ధతి అవలంబిస్తారు. స్త్రీ బయటకు వెళితే ముఖము నిండా బురఖా ధరించి వెళ్లవలసిందే. ఈ అణచివేత ఈనాటిది కాదు పురాణాల కాలము నుండి మనం చదువుతున్నది. వింటున్నదే. రామాయణం మహిళను (సీతను) గర్భవతి అని చూడకుండా, అడవికి పంపింది. శీల పరీక్ష కోసం అగ్నిలో దూకమన్నది.

భారతం మహిళను (ద్రౌపదిని) ఐదుగురు భర్తలతో పెళ్లి చేసింది.వివస్త్రను చేయడానికి చూసింది. ఖురాన్ మహిళను బురా?లో బంధించింది. బైబిల్ మహిళను సేవకురాలిగా చూసింది .

ఒక మనిషిగా చూసిందా?

మత గ్రంథాలన్నీ పురుషుడు రాసినవి కాబట్టి పురుషులకు అనుకూలంగా రాసుకున్నారని ఒక వాదన ఉన్నది. హిందూ మతంలోని మత గ్రంథాలు ఇస్లాం క్రైస్తవ మత గ్రంథాలు అయినా ఖురాన్, బైబిల్ లో కూడా స్త్రీకి స్వాతంత్ర్యం లేదని,మన పురాణాల్లో "నస్త్రీ స్వాతంత్ర మర్హతి"అంటూ స్త్రీకి స్వాతంత్రం లేదని ఘంటాపదంగా చెప్పారు.

పురుషుడికి సేవలు చేసి పురుషుడి కాళ్ళ దగ్గర పడుంటే "పతివ్రత" అనే బిరుదు ఇచ్చింది "కార్యేషు దాసి,కరణేషు మంత్రి,భోజ్యేషు మాతా, శయనేషు రంభ" అంటూ అన్నివిధాల భర్తకు సేవ చేయాలని శాసించింది.

ఇప్పటికైనా స్త్రీలు తమ హక్కుల్ని సాధించుకోవడానికి ముందుకు రావాలి. పురుషులు కూడా తమ తోటి మనిషి అని భావించి వారికి చెందాల్సిన హక్కులను వారికి ఇస్తే వారు కూడా మనతో పాటు సమానంగా జీవించగలరు. కుటుంబంలో స్త్రీయే కీలకం పిల్లలను పోషించి వారికి విద్యాబుద్ధులు నేర్పించడంలో ఆమెకు సాటి ఇంకెవరూ రారు. కాబట్టి స్త్రీకి గౌరవం ఇవ్వండి. మహిళ అనుకుంటే కుటుంబాన్ని సక్రమమైన మార్గంలో పెట్టగలదు. పిల్లలను సమాజ వాంఛిత పౌరులుగా తయారు చేయగలదు.

"మహిళల చదువు ఇంటికి వెలుగు"

## శ్రీసుస్మిత డెంటల్ హాస్పిటల్ బ్రాంచ్ ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే



హన్మకొండ, జులై 20 (తీన్మార్ న్యూస్): హనుమకొండ విజయ టాకీస్ రోడ్డు కాకజి కాలనీలో శనివారం శ్రీసుస్మిత డెంటల్ హాస్పిటల్ 2వ బ్రాంచ్ ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం హాస్పటల్ యజమాన్యం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన డాక్టర్లు మాడిశెట్టి సుస్మిత, తోట నాగార్జున లు ఆధునిక పరికరాలు, ఉపకరణాలతో ఏర్పాటుచేసిన ఈ క్లినిక్ ప్రజల నోటి ఆరోగ్య అవసరాలను తీర్చగలదని అన్నారు. ఈ రోజుల్లో చాలా మంది సాధారణ దంత సమస్యలతో బాధపడుతున్నారని, రోగులకు దంత సంరక్షణ సేవలను అందించడంలో ఈ క్లినిక్ ఎంతగానో దోహదపడాలని, వ్యాపార దృక్పథ్యంతో ఆలోచించకుండా సేవా చేయాలని లక్ష్యంతో పని చేస్తే మంచి పేరు వస్తుందని ఎంఎల్ఏ అన్నారు.

## పరవళ్ళు తొక్కుతున్న బొగత జలపాతం

### బొగత జలపాతానికి భారీగా చేరిన వరద నీరు పర్యాటకులను కనువిందు చేస్తున్న జలపాతం

ములుగు: ఎగువ కురుస్తున్న భారీ వర్షాలతో పాటు గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ములుగు జిల్లా వాజేడు మండలం లోని బొగత జలపాతం పరవళ్ళు తొక్కుతుంది..బొగత జలపాతం వద్ద భారీగా వరద నీరు చేరడంతో పర్యాటకులు జలపాతాన్ని చూసి మంత్ర ముగ్దులవుతు న్నారు. పర్యాటకులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి జలపాతాల అందాలను చూసి ఎంజాయ్ చేస్తున్నారు.జలపాతం వద్ద భారీగా వరద నీరు చేరడంతో పర్యాటకులు నీటి కొలనులో కి వెళ్ళే అవకాశం లేకపోవడం తో జలపాతం వద్దనే జలపాత అందాలను చూసి ఎంజాయ్ చేస్తున్నారు

## త్వరలో ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో అంబెద్కర్ నాలెడ్జీ సెంటర్లు

హైదరాబాద్: గ్రూప్ 2 అభ్యర్థులతో సచివాలయం లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భేటీ అయ్యారు. గ్రూప్ 2 పరీక్ష వాయిదా అంశాన్ని పరిశీలిస్తాం. డిసెంబర్ చివరి వారంలో నిర్వహణకు సాధ్యా సాధ్యులపై అధికారులతో చర్చిస్తామని అన్నారు. నిరుద్యోగుల కోరిక మేరకు డిసెంబర్ చివరివారానికి గ్రూప్ 2 పరీక్ష వాయిదా అంశాన్ని పరిశీలించాలంటూ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డికి డిప్యూటీ సీఎం అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేసారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ మూడు నెలల కాలంలోనే 54 వేల ఉద్యోగాలకు మోక్షం కల్పించాం. ఉద్యోగ ఖాళీలు వెతికి జాబ్ క్యాలెండర్ను ప్రకటిస్తాం, ఓవర్ లాపింగ్ లేకుండా పోటీ పరీక్షలు నిర్వహిస్తాం. రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం. గత ప్రభుత్వం మొదటి పది సంవత్సరాల్లో ఉద్యోగాలు భర్తీ చేసి ఉంటే లక్షలాది కుటుంబాలు స్థిరపడేవి. సీఎల్పీ నేతగా నేను, పిసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు నిరుద్యోగులు లేవనెత్తిన అంశాలనే మా పార్టీ ఎన్నికల ఎజెండాగా చేసుకున్నాం. సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు.. తెలంగాణ బిడ్డలకు ఎంత తొందరగా ఉద్యోగాలు ఇస్తే అంత మంచిది.. ఎన్నికల్లో హామీ ఇచ్చాం మనస్సాక్షికి సమాధానం చెప్పాలన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఆలస్యం చేస్తే ప్రభుత్వానికే జీతాల భారం తగ్గుతుంది.. కానీ మేము అలా ఆలోచించడం లేదు. మా బిడ్డలు స్థిరపడాలి వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలని మనసారా కోరుకుంటున్నాంమని అన్నారు. విద్యా వ్యవస్థను సమూలంగా మార్చాలని వడివడిగా అడుగులు వేస్తున్నాం . బెదిరించి బ్లాక్ మెయిల్ చేసి.. కేసుల పాలైతే మీరే నష్టపోతారు.. కొందరు వారి లాభాల కోసం చేసే ప్రయత్నాల్లో మీరు ఇబ్బందులు పడవద్దు. కొద్ది రోజుల్లోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికోసం అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించబోతున్నాం . అధునాతన టెక్నాలజీతో వీటిని నిర్మిస్తున్నాం.. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోటీ పరీక్షలకు ఉచితంగా ఆన్లైన్లో శిక్షణ ఇస్తాం. పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చేందుకు దేశంలోనే ఉన్నతమైన సబ్జెక్టు నిపుణులను అందుబాటులోకి తీసుకువస్తున్నాం. హైదరాబాద్ కేంద్రంగా ఆన్లైన్ లో పాఠాలు బోధిస్తారు.. ప్రిపేర్ అయ్యేవారు ఆయా కేంద్రాల నుంచి ఆన్లైన్లోనే ప్రశ్నలు వేయవచ్చు... అనుమానాలు నివృత్తి చేసుకోవచ్చని అన్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు ఇకనుంచి అశోక్ నగర్ లో ఐదు రూపాయల భోజనంతో ఇబ్బంది పడాల్సిన పనిలేదు . నిరుద్యోగులు చెప్పిన ప్రతి అంశాన్ని సీరియస్ గా పరిశీలిస్తాం, మీరు మా బిడ్డలు.. రాష్ట్ర సంపద.. మీ మేధస్సు నిలువు ఉపయోగం కావద్దనేదే ప్రభుత్వం ఆలోచన... ఇందిరమ్మ ప్రభుత్వం నూటికి నూరు శాతం మీ సమస్యలు వింటుంది పరిష్కరిస్తుంది. గ్రూప్ 2 అభ్యర్థులతో మాట్లాడి సమస్య పరిష్కరించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని అన్నారు.

## రైతులను అవమానించిన మాల్,..

### 3 రోజుల పాటు తాళం

బెంగళూరు: బెంగళూరులోని మాగడి రోడ్డులోని జీటీ మాల్లోని మల్టీప్లెక్స్లోకి తన కుమారుడితో కలిసి సినిమా చూసేందుకు హావేరికి చెందిన ఫకీరప్ప అనే రైతుని అక్కడి సెక్యూరిటీ గోపాల్ అడ్డుకున్నాడు. షాపింగ్ మాల్లోకి ప్రవేశించాలంటే పంచెకట్టు కుదరదని.. ప్యాంట్-షర్ట్ ధరించాలి అనే చెప్పారు. ఇందుకు సంబంధించిన న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. మాల్ తీరుపై సర్వత్రా నిరసన వ్యకం అయింది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతలు కూడా కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. ఈ ఘటనపై కర్ణాటక ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. వెంటనే పెద్ద బెంగళూరు మున్సిపల్ కార్పొరేషన్ మగాడి రోడ్డులోని ఈ షాపింగ్ మాల్కు ఏడు రోజుల తాళం వేసింది. అయితే మాల్ అధికారులు రూ. 1.78 కోట్ల పన్ను చెల్లించలేదని, అందుకే ఈ చర్య తీసుకున్నామని బీబీఎంపీ పేర్కొంది. షాపింగ్ మాల్ 2023-24 నాటి పన్నును ఎగ్గొట్టిందని బీబీఎంపీ అధికారి తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ నోటీసులు కూడా జారీ చేసింది. అయినప్పటికీ డబ్బులు చెల్లించకపోవడంతో మాల్ను తాత్కాలికంగా మూసివేసినట్లు ఎప్రొన్నారు.అయితే మూడు రోజుల క్రితం జీటీ మాల్లోని మల్టీప్లెక్స్లో కుమారుడితో కలిసి సినిమా చూసేందుకు వచ్చిన ఫకీరప్ప అనే రైతును అక్కడి సెక్యూరిటీ గోపాల్ అడ్డుకుంటున్న సమయంలో ఫకీరప్ప కుమారుడు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఈ ఘటనపై రైతు సంఘాల నాయకులు తీవ్రంగా స్పందించారు. మాల్ యాజమాన్యం క్షమాపణలు చెప్పకపోతే, పంచెకట్టుతో వేల మంది రైతులు వచ్చి మాల్ను ముట్టడిస్తామని హెచ్చరించారు. దాంతో.. దిగొచ్చిన మాల్ యాజమాన్యం.. రైతుకు శాలువా కప్పి సత్కరించింది. అందరి ముందు క్షమాపణలు కోరింది. ఇకపై ఇటువంటి పొరపాటు చేయబోమని ప్రకటించింది జీటీ మాల్.మరోవైపు ప్రభుత్వం తీసుకున్న చర్యలపై రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బైరతి సురేశ్ మాట్లాడుతూ చట్టానికి లోబడి మాల్ ను ఏడు రోజుల పాటు మూసివేసే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గురువారం కర్ణాటక అసెంబ్లీలో ఏడు రోజుల పాటు మాల్స్ను మూసివేస్తున్నట్లు సురేష్ ప్రకటించారు. అంతకుముందు, భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 2 (తప్పుల సవరణ) కింద మాల్ యజమాని, సెక్యూరిటీ గార్డులపై కేసు నమోదు చేయబడింది.కర్ణాటకలోని హావేరి జిల్లాకు చెందిన ప్రముఖ రైతు ఫకీరప్ప కొడుకు బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నాడు. ఇటీవల కుమారుడిని కలిసేందుకు ఫకీరప్ప పట్టణానికి వచ్చాడు. ఫకీరప్ప కొడుకు తన తండ్రికి షాపింగ్ మాల్ సినిమాలో సినిమా చూపించాలనుకున్నాడు. మాల్లోకి ప్రవేశిస్తుండగా మాల్ సెక్యూరిటీ సిబ్బంది వారిని అడ్డుకున్నారు. ఫకీరప్ప, ఆయన కుమారుడికి సినిమా చూసేందుకు టిక్కెట్లు ఉన్నప్పటికీ వారిని లోనికి అనుమతించలేదు. మాల్ పాలసీ ప్రకారం ధోతీలో ప్రవేశం నిషిద్ధమని భద్రతా సిబ్బంది చెబుతున్నట్లు తెలిసింది. సెక్యూరిటీ గార్డులను ఎంతగా నచ్చచెప్పినా వినలేదు సరికదా ఫకీరప్పను ప్యాంటు ధరించి రావాలని కోరారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు ఈ ఘటనపై విమర్శలు గుప్పిస్తున్నారు.ఈ ఘటనను కాంగ్రెస్ ప్రభుత్వంపై దాడికి బీజేపీ కూడా ఉపయోగించుకుంది. బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా కాంగ్రెస్ను రైతు వ్యతిరేకి అని అన్నారు. కర్నాటక ముఖ్యమంత్రి కూడా ధోతి ధరించిన మాల్లోకి వెళ్తే అడ్డుకుంటారా అంటూ పూనావాలా ప్రశ్నించారు. ఈ ఘటనపై కన్నడ రైతు సంఘాలు కూడా గురువారం నిరసనలు తెలిపాయి. మాల్ అధికారులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పొట్టి బట్టలు వేసుకున్న వారిని లోపలికి అనుమతిస్తే, ధోతీ ధరించి లోనికి ఎందుకు ప్రవేశించకూడదు? వారు ప్రశ్నించారు.

## మైక్రోసాఫ్ట్ దెబ్బ... నిలిచిపోయిన విమాన సర్వీసులు

హైదరాబాద్, క్రోసాఫ్ట్ ఆపరేటింగ్ సిస్టమ్లో ఏర్పడిన సమస్య వల్ల శంషాబాద్ ఎయిర్ పోర్టులోనూ గందరగోళం ఏర్పడింది. శంషాబాద్ ఎయిర్పోర్టులో పలు విమాన సర్వీసులు రద్దు అయ్యాయి. ఇప్పటివరకు 35 విమానాలు రద్దు చేసినట్లుగా ఎయిర్పోర్టు అధికారులు ప్రకటించారు. ఎయిర్పోర్టులో డిస్ప్లే బోర్డులు కూడా పని చేయడం లేదు. మాన్యువల్ బోర్డులు ఏర్పాటు చేసిన అధికారులు .. అతి కష్టం మీద మాన్యువల్ గా కొన్ని పనులు చక్క బెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కొన్ని విమాన సర్వీసులు రద్దు చేయకుండా ఉండటానికి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా బోర్డింగ్ పాసులను చేతితో రాసి ఇస్తున్నట్లు ఎయిర్ పోర్ట్ ప్రకటించింది. తప్పని సరి పరిస్థితుల్లోనే కొన్ని విమానాలను రద్దు చేస్తున్నారు. మాన్యూవల్ గా ఆపరేట్ చేసి.. రన్ చేయగలిగిన విమానాలను నడుపుతున్నారు ఆన్ లైన్ సేవలకు అంతరాయం ఏర్పడినందున ప్రయాణికులు వీలైనంత త్వరగా ఏయిర్ పోర్ట్ కు చేరుకుని చెక్ ఇన్ చేసుకోవాలని సూచిస్తున్నారు. అయితే బయులేరే ముందు విమానం రద్దయిందో లేదో చూసుకోవాలని .. ఎయిర్ లైన్స్ సంస్థలను సంప్రదించాలని సూచిస్తున్నారు. ఇండిగో, ఆకాసా ఎయిర్, స్పైస్జెట్ వంటి పలు విమానయాన సంస్థలు తమ ప్రయాణికులకు కొన్ని సూచనలు చేశాయి. మైక్రోసాఫ్ట్ లో ఏర్పడిన సాంకేతిక లోపం కారణంగా నెట్వర్క్ అంతటా తమ సేవలు ప్రభావితమయ్యాయని గా ఆన్ లైన్ బుకింగ్, చెక్ ఇన్ సేవలు ఆగిపోయాయని తెలిపింది. టెక్నాలజీకి ప్రత్యామ్నాయం లేకపోతే ఎలా ఉంటుందో చూస్తున్నామంటూకొంత మంది ప్రయాణికులు సెటైరికల్ గా సోషల్ మీడియాలో స్పందిస్తున్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే ఎక్స్ చీఫ్ ఎలన్ మస్క్ కూడా మైక్రో సాఫ్ట్ పై సెటైర్ వేశారు. కార్పొరేట్ కంపెనీల్లో పని చేయాల్సిన అవసరం లేదని ఉద్యోగులు ఆనంద పడుతున్నట్లుగా ఎక్కువ మంది పోస్టులు పెట్టారు.

## ఉస్మానియాలో అరుదైన చికిత్స

హైదరాబాద్, ఉస్మానియా జనరల్ హాస్పిటల్ (ఓజీహెచ్) వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేశారు. కాలేయ వ్యాధితో బాధపడుతున్న మూడేళ్ల చిన్నారికి విజయవంతంగా కాలేయ మార్పిడి ఆపరేషన్ నిర్వహించారు. ఖమ్మం జిల్లాకు చెందిన మోదుగు చోహన్ ఆదిత్య (3) అనే చిన్నారికి పుట్టుకతో వచ్చే బిలియరీ అట్రేసియా అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ వ్యాధి ఉన్న వారిలో కాలేయ వైఫల్యం జరుగుతుంది. ఆదిత్యకు కూడా కాలేయ మార్పిడి చేయవల్సి వచ్చింది.

అధునాతన కాలేయ దాత మార్పిడి ప్రక్రియ ద్వారా ఉస్మానియా వైద్యుడు డాక్టర్ మధుసూదన్, అతని సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టల బృందం చిన్నారికి కాలేయ మార్పిడి ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. చిన్నారికి అతని తల్లి కాలేయం దానం చేసింది. తల్లి కాలేయంలో కొంత భాగాన్ని తీసి చిన్నారికి మార్పిడి చేశారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు. వీరు జూలై 16న డిశ్చార్జ్ అయినట్లు ఉస్మానియా వైద్యులు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.కాగా ఉస్మానియా ఆస్పత్రిలో ఇప్పటివరకు ఎనిమిది పీడియాట్రిక్ లివర్ ట్రాన్స్ప్లాంట్ కేసులతో సహా మొత్తం 30 కాలేయ మార్పిడి ఆపరేషన్లు ఉస్మానియా ఆస్పత్రిలో విజయవంతంగా నిర్వహించాచరు. పుట్టుకతో వచ్చే బిలియరీ అట్రేసియా, ఔమోఅఊ సింద్రోమ్, విల్సన్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు ఇక్కడ విజయవంతంగా శస్త్ర చికిత్స అందించారు. కాగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులు కాలేయ మార్పిడి వంటి ఖరీదైన ఆరోగ్య సేవలను కూడా అందిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ సేవలను సామాన్యులకు కూడా అందుబాటులోకి తీసుకురావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.1910లో స్థాపించబడిన ఉస్మానియా ఆసుపత్రి.. తెలంగాణలోని అతి పురాతనమైన, ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే అతిపెద్ద ఆరోగ్య సంరక్షణ కేంద్రాలలో ఒకటి.

# ఫైర్ బ్రాండ్ లా మెదక్, మహబూబ్ నగర్ ఎంపీలు

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ఇద్దరు బీజేపీ ఎంపీలు హాట్‌టాపిక్‌గా మారారు. ప్రొటోకాల్ పాటించడం లేదని ప్రతిపక్షం బీఆర్ఎస్ నానా రాద్ధాంతం చేస్తూ?స్పీకర్ కు ఫిర్యాదులు చేస్తుంటే.. ఆ ఇద్దరు మాత్రం ప్రొటోకాల్ పాటించని అధికారులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. నియోజకవర్గాల్లో తమకు తెలియకుండా అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తే సహించేది లేదంటూ వార్నింగ్‌లిస్తున్న ఆ ఇద్దరు ఎంపీల్లో ఒకరు సీనియర్ నేత, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ? అయితే మరొకరు ఫైర్ బ్రాండ్ నాయకుడు, మెదక్ ఎంపీ రఘునందన్‌రావు. ఈ ఇద్దరు లీడర్లు ప్రొటోకాల్‌పై బీఆర్ఎస్‌కు భిన్నంగా ఢీ అంటే ఢీ అంటూ అధికారులకు చుక్కలు చూపిస్తుండటమే ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ సొంత జిల్లా మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా ఎన్నికైన డీకే అరుణ నెలరోజుల్లోనే అధికారులకు మాస్ వార్నింగ్‌లిస్తూ తన ప్రతాపం చూపుతున్నారు. ప్రతిపక్ష ఎంపీ అయినా, నియోజకవర్గంలో తనకు ఆహ్వానం లేకుండా ఏ కార్యక్రమం చేయకూడదని హుకుం జారీ చేస్తూ అధికారులను హడలెత్తిస్తున్నారు డీకే అరుణ. సుదీర్ఘ రాజకీయ, పరిపాలనా అనుభవం ఉన్న అరుణ స్పీడ్‌ను అధికారులు తట్టుకోలేకపోతున్నారు. వాస్తవానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఏడుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. బీఆర్ఎస్, బీజేపీలకు ఒక్క ఎమ్మెల్యే కూడా లేరు. దీంతో గత ఏడు నెలలుగా ఈ పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రొటోకాల్ వివాదాలు ఏవీ లేవు. కానీ, లోక్‌సభ సభ్యురాలిగా అరుణ గెలిచిన తర్వాత ప్రొటోకాల్ రగడ మొదలైంది. ఈ మధ్య జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు వచ్చారు. కానీ, ఎంపీగా అరుణకు ఆహ్వానం పంపలేదు అధికారులు. దీనిపై కన్నెర్ర చేసిన ఎంపీ?. ప్రొటోకాల్ పాటించని అధికారులపై యాక్షన్ తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారట? దీంతో తప్పు తెలుసుకున్న జిల్లా అధికారులు తప్పైపోయిందని అంగీకరించడంతో శాంతించారు ఎంపీ డీకే అరుణ. ఇదేవిధంగా మెదక్‌లోనూ ఎంపీ రఘునందన్‌రావు అధికారులకు చుక్కలు చూపిస్తున్నారు. ఫైర్‌బ్రాండ్ లీడర్ అయిన రఘునందన్ మాటల మాంత్రికుడు. తన వాగ్ధాటితో ఎదుట వ్యక్తులను ఆత్మరక్షణలోకి నెట్టేసే రఘునందన్ ప్రొటోకాల్ పాటించని అధికారులకు ముచ్చెమటలు పట్టిస్తున్నట్లు చెబుతున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒక్క మెదక్‌లో మాత్రమే కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నారు. మిగిలిన ఆరు చోట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేరికతో కాంగ్రెస్ బలం రెండుకు పెరిగింది. నియోజకవర్గంలో ఎక్కువగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉండటం వల్ల ఇక్కడ తరచూ ప్రొటోకాల్ వివాదాలు తలెత్తుతున్నాయి. గెలిచిన ఎమ్మెల్యేలకు బదులుగా ఓడిన కాంగ్రెస్ నేతలు ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరవుతుండటం, వేదికపై వారే పెత్తనం చలాయిస్తుండటంతో నిత్యం ఏదో రగడ జరుగుతూనే ఉంది. ఈ అంశంపై ఇప్పటికే మెదక్ ఎమ్మెల్యేలు స్పీకర్ ను, సీఎంను కలిసి కూడా తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఇక పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత రఘునందన్‌రావు ఎంపీగా గెలవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. ప్రొటోకాల్ విషయంలోనే గత ప్రభుత్వంలోనే ఫైట్ చేసిన రఘునందన్‌రావు? అప్పటి అనుభవాలను దృష్టిలో పెట్టుకుని.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మొదటి నుంచే కార్నర్ చేయడం మొదలుపెట్టారు. ఎంపీగా ప్రోటోకాల్ పాటిస్తూ నియోజకవర్గంలో జరిగే ప్రతి కార్యక్రమానికి తనను పిలవాల్సిందేనంటూ ముందుగానే అధికారులకు తేల్చి చెప్పారట. మరోవైపు ఇంతకుముందు దుబ్బాక నియోజకవర్గంలో ప్రొటోకాల్ ఫైట్ చేసిన రఘునందన్‌రావు.. ఇప్పుడు ఏడు నియోజకవర్గాల అధికారులతో ఒకేసారి యుద్ధం చేయాల్సిరావడంతో గేర్ మార్చారని చెబుతున్నారు. ప్రొటోకాల్ కోసం ఎవరినీ బతిమిలాడి ప్రయోజనం లేదని భావించిన రఘునందన్? తనదైన స్టైల్లో దూకుడు చూపుతూ రూల్స్ పేరిట అధికారులను ముప్పతిప్పలు పెడుతున్నారట? దీంతో ఆయనతో పంచాయతీ ఎందుకని భావిస్తున్న అధికారులు? ప్రతి కార్యక్రమానికి ఆహ్వానం పంపుతున్నారట. అయితే ఎమ్మెల్యేలకు మాత్రం అధికారుల తీరు మింగుడుపడటం లేదట. కేంద్రంలో అధికారంలో ఉండటం కూడా రఘునందన్, డీకే అరుణకు ఈ విషయంలో కలిసొస్తుందంటున్నారు. కొన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం ఉండటం వల్ల? తమను నిర్లక్ష్యం చేస్తే.. జాతీయస్థాయిలో రచ్చ చేస్తామనే వార్నింగులిస్తూ అందరినీ దారిలోకి తెచ్చుకుంటున్నట్లు చెబుతున్నారు.

# ప్రత్యేక రాష్ట్రమే ఆ రెండూ పార్టీలకు ఊపిరి

వరంగల్, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ ఉద్యమం చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో రాజకీయ పార్టీ పెట్టుకుని ఆయన పోరాడారు. పిడికెడు మందితో ఉద్యమం ప్రారంభించి సకల జనుల మద్దతుతో రాష్ట్రం సాధించానని ఆయన చెబుతూ ఉంటారు. నిజంగానే ఆయనకు మద్దతుగా మొదట్లో ఏ రాజకీయ పార్టీ లేదు. ఉద్యమం ఊపందుకున్న తర్వాత తప్పనిసరిగా చాలా పార్టీలు మద్దతు ప్రకటించాయి కానీ.. మజ్లిస్ పార్టీ మాత్రం .. ప్రత్యేక తెలంగాణ వద్దే వద్దని వాదించారు. అంతగా ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలనుకుంటే రాయలసీమను కూడా కలుపుకోవాలని సూచించింది. కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ప్రణబ్ ముఖర్జీ కమిటీకి అదే చెప్పారు. మజ్లిస్ ప్రధాన అభ్యంతరం ప్రత్యేక రాష్ట్రం అంటూ ఏర్పడితే ఖచ్చితంగా బీజేపీ బలపడుతుందనే. ఆ అభ్యంతరాలను పెద్దగా పరిగణనలోకి తీసుకోని కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రం ప్రకటించింది. ఇప్పుడు మజ్లిస్ చీఫ్ అంచనాలు నిజమవుతున్నాయి. ఎలా అంటే చివరికి రాష్ట్రం కోసం పోరాడిన బీఆర్ఎస్ పార్టీ కూడా బీజేపీలో కలిసిపోయేందుకు రెడీ అవుతోందని ఆయన కూడా నమ్ముతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బీజేపీ ఎప్పుడూ బలమైన పాత్ర పోషించలేదు. పొత్తులు పెట్టుకున్నప్పుడు మాత్రం ఉనికిని ఘనంగా చాటేది. కానీ సొంతంగా ఎప్పుడూ పెద్దగా సీట్లు సాధించింది లేదు. పొత్తులు లేనప్పుడు అతి కష్టం మీద కిషన్ రెడ్డి మాత్రం ఎమ్మెల్యేగా గెలిచేవారు. టీడీపీతో పొత్తులు పెట్టుకున్నప్పుడు ఆ పార్టీ 1998లో నాలుగు, 1999లో ఏడు లోక్ సభ సీట్లను గెల్చుకుంది. పొత్తులు లేనప్పుడు 2004, 2009లో ఒక్క సీటు కూడా రాలేదు. ఓటు బ్యాంక్ కూడా మూడు శాతం కన్నా దిగువ ఉంది. 2009లో ఒంటరిగా పోటీ చేసి 2.84 శాతం ఓట్లనే తెచ్చుకుంది. అంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బలమైన నేతలు ఉన్న కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం తప్ప మిగతా ఎక్కడా ప్రభావం చూపించలేదన్నమాట. రాష్ట్ర విభజన అంటూ జరిగితే ప్రాంతీయ పార్టీగా ఉన్న టీడీపీకి భారీగా నష్టం జరుగుతుందని బీజేపీ బలపడుతుందని అంచనా వేశారు. అయితే టీడీపీ బలహీనపడటానికి బీజేపీ బలపడటానికి సంబంధం లేదు. టీడీపీకి నాయకత్వ సమస్య వస్తుంది.. ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ ప్రత్యామ్నాయంగా మారుతుంది. కానీ బీజేపీ బలపడటానికి మాత్రం కారణం.. మజ్లిస్ చీఫ్ ఓవైసీ భయపడిన కారణాలే. ముస్లిం జనాభా తెలంగాణలో ఎక్కువే. బీజేపీ రాజకీయాలు ఆ వ్యూహాల చుట్టూనే తిరుగుతూ ఉంటాయి. రాష్ట్రం ఏర్పడిన మొదటి సారి జరిగిన ఎన్నికల్లో టీడీపీతో పొత్తు పెట్టుకుని బీజేపీ పోటీ చేసింది. ఆ పార్టీది మైనర్ పార్టనర్ హోదాలే. అత్యధిక స్థానాల్లో టీడీపీ పోటీ చేసింది. 46 చోట్ల బీజేపీ పోటీ చేసి ఐదు సీట్లను మాత్రమే గెలుచుకోగలిగింది. 2018 నాటికి ఒంటరిగా పోటీ చేసి ఒక్క స్థానానికే పరిమితమయింది. 2023లో ఎనిమిది సీట్లకు పెరిగింది. కానీ లోక్ సభ ఎన్నికల్లో మాత్రం ఘనమైన విజయాలు సాధించింది. 2019లో 19 శాతం ఓటు షేర్ తెచ్చుకుంటే.. 2024లో 35 శాతానికి పెంచుకుంది. టీడీపీ పూర్తిగా పోటీ చేయలేని పరిస్థితుల్లోకి రాగా.. బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానానికి పరిమితమయింది. ఇప్పుడు తెలంగాణ బీజేపీ .. హాట్ ఫేవరేట్. కాంగ్రెస్ తర్వాత స్థానం ఆ పార్టీదే. బీఆర్ఎస్ పార్టీ మజ్లిస్ తో పొత్తులు పెట్టుకోవడం లేదా విలీనం అవ్వడం అన్న అంశాలపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని ఢిల్లీలోనూ విస్తృంగా ప్రచారం జరుగుతోంది. దీనికి సంబంధించిన డీల్ పూర్తయిందని అంటున్నారు. అదే జరిగితే ఇక తెలంగాణలో పోరాటం కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ అన్నట్లుగా మారిపోతుంది నిజానికి బీఆర్ఎస్ ఇప్పుడున్న పరిస్థితుల్లో కొన్ని ఓట్లు చీల్చుకోగలదు కానీ వాటికి పోటీ ఇచ్చే పరిస్థితి ఉండదని అంచనా వేస్తున్నారు. కలిసిపోతే... అధికారిక ముఖాముఖి జరుగుతుంది. ఇదే మజ్లిస్ ను కలవరపాటుకు గురి చేస్తోంది. బీజేపీ తెలంగాణలో ఎదకూడదని ఓవైసీ బలంగా కోరుకుంటారు. కానీ .. బీఆర్ఎస్ చీఫ్.. ఆ పార్టీ ఎదుగదలకు కారణం అవుతున్నారు. అదే అసంతృప్తిని ఆయన బయట పెట్టారు. ప్రత్యేక తెలంగాణకు తాను మద్దతివ్వనిది అందుకేనని.. తాను ఎది భయపడ్డానో అది జరుగుతోందని ఆయన ఆందోళన. చిన్న రాష్ట్రాలు ఏర్పాటు చేస్తే తాము బలపడతామని బీజేపీకి తెలుసు. అందుకే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బీజేపీకి ఏక్‌థమ్ మద్దతు పలికింది. కానీ కాంగ్రెస్ మాత్రం అర్థం చేసుకోలేకపోయింది. రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే తమ పుట్టి మునుగుతుందని అంచనా వేయలేకపోయింది. ఇప్పటికీ ఏపీలో కదలిక లేని స్థితిలో ఉండగా.. అతి కష్టం మీద పదేళ్ల తర్వాత తెలంగాణలో అధికారంలోకి రాగలిగారు.

# ఆయిల్ పామ్ పంట సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి...

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**పెద్దపల్లి జిల్లాలో ఆయిల్ పామ్ సాగు 10 వేల ఎకరాలకు విస్తరించాలి**

**ఆయిల్ పామ్ సాగు ప్రయోజనాలపై ప్రజా ప్రతినిధులు విస్తృతంగా ప్రచారం చేయాలి**

పెద్దపల్లి: ఆయిల్ పామ్ పంట సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పెద్దపల్లి జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణా రావు, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు. ఓదెల మండలం కొలనూరు గ్రామం చేరుకున్న మంత్రులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 13 కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పెద్దపల్లి నుంచి ఓదెల వయా కొత్తపల్లి, కొలనూరు వరకు వెళ్ళే రోడ్డును, కోటి 56 లక్షల వ్యయంతో నిర్మించిన కొలనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రులు ప్రారంభించారు.
అనంతరం రోడ్డు మార్గం ద్వారా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి గ్రామానికి చేరుకున్న మంత్రులు, అక్కడ తిరుమల ఆయిల్ కెమికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారిచే 170 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయబోతున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి మంత్రుల బృందం శంకుస్థాపన చేసి అనంతరం కాల్వ శ్రీరాంపూర్ రెడ్డి గార్డెన్స్ లో ఆయిల్ పామ్ రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు తమ అనుభవాలను మంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఆయిల్ పామ్ సాగు అంతర్ పంటల సాగు, వాటితో వచ్చే ఆదాయం వంటి పలు అంశాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన రైతు గత సంవత్సరం నుంచి 8 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నామని, సబ్సిడీ రూపంలో ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగం తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. నీటి పారుదల, విద్యుత్ రంగం, ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. రైతులకు రుణ మాఫీ చేయాలనే సంకల్పంతో రైతు రుణమాఫీ ప్రక్రియను



ప్రారంభించి లక్ష రూపాయల వరకు రుణం ఉన్న రైతుల ఖాతాలలో మాఫీ సొమ్ము జమ చేశామని అన్నారు. పెద్దపెల్లి జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు ఇప్పటి వరకు 2500 ఎకరాల వరకు మాత్రమే జరిగిందని, ప్రస్తుత సంవత్సరం ఆయిల్ పామ్ విస్తీర్ణం 10 వేల ఎకరాలకు పెరగాలని, ఆసక్తి గల రైతులందరిని ఆయిల్ పామ్ దిశగా మళ్ళీంచాలని అన్నారు. ఆయిల్ పామ్ పంట మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని, రైతులు పొద్దు తిరుగుడు అంతర్ పంట క్రింద వేస్తే ఇదే కంపెనీ మద్దతు ధరపై కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు. వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ అధికారుల సూచనలు రైతులు పాటించాలని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న భూమి లోనే ఎక్కువ పంటలు పండించాలని, రైతులు పంట మార్పిడి విధానాన్ని అమలు చేయాలని ఆయన సూచించారు. మనకు అవసరమైన అన్ని రకాల నేలలు వాతావరణం, వనరులు అందుబాటులో ఉన్నాయని వీటిని వినియోగించుకొవాలని అన్నారు. మన దేశానికి ఆయిల్ పామ్ 100 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం ఉందని, కానీ మన దగ్గర ప్రస్తుతం కేవలం 3 లక్షల 96 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే పండుతుందని, మిగిలినవి ఇండోనేషియా, మలేషియా వంటి విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటు న్నామని అన్నారు. భారతదే శంలో అత్యధికంగా పామ్ ఆయిల్ పండిస్తున్నది తెలుగు రాష్ట్రాలు మాత్రమేనని, ప్రతి ఎకరానికి మూడు , నాలుగు సంవత్సరాల సమయానికి పామ్ ఆయిల్ రైతుకు 51 వేల వరకు సబ్సిడీ సొమ్ము ప్రభుత్వం అందిస్తుందని అన్నార?

# సైబర్ నేరస్తులతో జాగ్రత్తగా ఉండాలి..

రుణమాఫీ విషయంలో ఎలాంటి మెసేజ్లు ఫైల్స్ ఓపెన్ చేయవద్దు..
పోలీస్ కమిషనర్ డా. బి. అనురాధ

సిద్దిపేట: రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకుకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడాలి. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్థులు ఎదో బ్యాంకు పేరిట వాట్సాప్ ప్రొఫైల్ బ్యాంకు పేరు మరియు పిక్చర్ బ్యాంకు లోగో తో వాట్స్ యాప్ లో పంపిస్తున్నారు. దీన్ని మనము మన వాట్సప్ యాప్ వాళ్ళ కంట్రోల్ కీ వెళ్లి పోతుంది, అంతే కాకుండా మన కాంటాక్ట్స్ లో వున్న ప్రతి ఒక్కరికి మరియు ప్రతి గ్రూప్ నకు మెసేజ్ వెళ్ళున్నది. దీని ద్వారా సైబర్ నేరస్థులు మన గూగుల్ పే, ఫోన్ ప్లే, యూపీఐ ద్వారా డబ్బులు దోచేస్తున్నారు. ట్రెండింగ్ లో వున్న టాపిక్ ఋణ మాఫీ ద్వారా డబ్బులు కొట్టేస్తున్నారు. కాబట్టి అందరికి మనవి చేసేది ఏమంటే ఏదయినా మీరు ఎట్టి పరిస్థితిలో ఓపెన్ చెయ్యకూడదు. మీ వాట్స్ యాప్ పనిచేయకుంటే వెంటనే తరిగి రిఇన్స్టాల్ చేసి ఆప్షన్ లో రిపోర్ట్ చెయ్యండి.

# బోనాలకు ఏర్పాట్లు పూర్తి

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆషాఢ మాస దశాబ్ది బోనాల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంది. ఈ ఉత్సవాల్లో ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ముఖ్యమైన దేవాలయాలకు మంత్రులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. గతంలో అధికారులు మాత్రమే పట్టు వస్త్రాలు సమర్పించేవారు. ఈసారి ప్రజల సహకారంతో ఉత్సవాలు నిర్వహిస్తూనే మంత్రులను భాగస్వామ్యం చేయడం జరిగింది. ఇప్పటికే హైదరాబాద్ నగరవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చెక్కుల పంపిణీ పూర్తయ్యాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా 10% అదనంగా దేవాలయాలకు నిధులు కేటాయించడం. జరిగిందని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పటిష్టతకు సరికొత్త విధానం

హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల్లో పటిష్టతకు ప్రభుత్వం కొత్త విధానం తో ముందుకెళ్లనుంది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వ పాఠశాలలను మరింత పటిష్టం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్యాశాఖ కారదర్శి బుర్రా వెంకటేశంకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ తో సమాంతరంగా సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కొనసాగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ప్లే స్కూల్ తరహాలో 3వ తరగతి వరకు అంగన్ వాడీ కేంద్రాలలోనే విద్యాబోధన చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. సొంత గ్రామాల్లోనే విద్యార్థులు చదువుకునేలా వీలు కల్పించాలి. అంగన్ వాడీలలో విద్యాబోధనకు అదనంగా ఒక టీచర్ నియమించేలా ప్రణాళిక రూపొందించాలి. నాలుగవ తరగతి నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. గ్రామాల నుంచి సెమీ రెసిడెన్షియల్ స్కూల్స్ కు వెళ్లేందుకు ప్రభుత్వమే రవాణా సదుపాయం కల్పించేలా చూడాలి. విద్యా వేత్తల అభిప్రాయాలు తీసుకున్నాక ఒకట్రెండు మండలాల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టేలా ప్రాణాళికలుండాలన్న సీఎం. ప్రభుత్వ నిధులతోపాటు సీఎస్ఆర్ ఫండ్స్ తో విద్యార్థులకు అన్ని వసతులు ఉండేలా చర్యలు చేపట్టాలి. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# రేవంత్ చిత్రపటానికి పాలభిషేకం

సికింద్రాబాద్: ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు ఋణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి దక్కుతుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ స్పష్టం చేశారు. రైతు ఋణ మాఫీ చేసిన సందర్భంగా బోయిన్ పల్లి చౌరస్తాలో, కూరగాయల మార్కెట్ లో రైతులతో కలసి శ్రీగణేష్ ముఖ్యమంత్రి చిత్ర పఠానికి పాలాభిషేకం చేశారు. ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ మాట ఇస్తే కట్టుబడి ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే. దేశంలో ఎక్కడ ఎప్పుడు చేయని రీతిలో 7వేల కోట్ల రైతు ఋణ మాఫీ చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని వెల్లడించారు.

# "కీలక" సంస్థల ఏర్పాటుకు దయాకర్ రెడ్డి స్థలాల పరిశీలన

ఖమ్మం : పాలేరు నియోజక వర్గ పరిపాలన సౌలభ్యం కోసం.... నాణ్యమైన విద్యను అతి తక్కువ ఖర్చు కే అందించేందుకు.... కులమత బేధాలు లేకుండా గురుకులాలు అన్ని ఒకే చోట ఉండేలా చొరవ చూపుతున్నారు పాలేరు నియోజకవర్గ ఎంఎల్ఏ, తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.... ఇందులో భాగంగా మంత్రి సూచనల మేరకు క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్రెడ్డి పలు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలను బుధవారం పరిశీలించారు. ఏసీపీ కార్యాలయం , రెవెన్యూ, రిజిస్ట్రేషన్ తదితర నియోజక వర్గ కార్యాలయాలు అన్ని ఒకే చోట ఉంటే పరిపాలన సౌలభ్యంతో పాటు ప్రజలకు ఇబ్బందిలేకుండా ఉంటుందనే సదుద్దేశంతో ఖమ్మం రూరల్ మండలం తరుణి హాట్ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. అతి తక్కువ ఖర్చులో కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించేందుకు ముందుకు వచ్చిన స్వామినారాయణ స్కూల్ యాజమాన్యానికి స్థలాన్ని ఇచ్చేందుకు శ్రీ సిటీ దగ్గర్లోని ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఇందుకోసం తిరుమలాయపాలెం మండలంలోని మరో స్థలాన్ని కూడా పరిశీలించనున్నారు. అదేవిధంగా పొన్నెకల్ లో ఇంటిగ్రేటెడ్ గురులాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. తద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు అన్ని ఒకే చోట ఉండి కులమత బేధాలు అనేవి లేకుండా ఉంటాయనేది ప్రభుత్వసదాభిప్రాయం. వీలైనంత త్వరగా మంత్రి పొంగులేటి చొరవతో వీటిని ఫైనల్ చేసి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్ ,శాఖమూరి రమేష్ , జొన్నల గడ్డ రవి, కొప్పుల చంద్ర శేఖర్, కొడాలి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు మందు పై ఉక్కుపాదం

హైదరాబాద్: రాష్ట్రంలో శాంతిభద్రతల సంరక్షణలో అలసత్వానికి తావివ్వొద్దని డీజీపీ జితేందర్ ఆదేశించారు. సీఎం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముందు డీజీపీ తన కార్యాలయంలో ఎస్పీలు, కమిషనర్లు, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై మాట్లాడారు. 'ప్రజావాణి ద్వారా వచ్చే ఫిర్యాదులన్నీ తప్పనిసరిగా పరిష్కారమయ్యేలా చూడాలి. పోలీస్ స్టేషన్లకు వచ్చేవారితో మర్యాదపూర్వకంగా మసలుకోవాలి. ఎక్కడా విమర్శలకు తావులేకుండా ప్రవర్తించాలి. క్షేత్రస్థాయిలో పోలీసింగ్ను మెరుగుపరిచేందుకు ఎస్పీలు, కమిషనర్లతోపాటు ఇతర అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తుండాలి. శాంతిభద్రతలను ఎప్పటికప్పుడు సమీక్షించాలి. పోలీసింగ్పై ప్రజల స్పందన తెలుసుకోవాలి. రాష్ట్రంలో మత్తుమందుల ఊసే వినపడకూడదని ముఖ్యమంత్రి పదేపదే చెబుతున్నారు.

# కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా... రారా....?

హైదరాబాద్: అటు కాంగ్రెస్ ఇటు బీఆర్ఎస్. మధ్యలో ఎమ్మెల్యేలు? తెలంగాణ పొలిటికల్ స్క్రీన్‌పై టగ్ ఆఫ్ వార్ పొలిటికల్ సీన్ ఆసక్తిరేపుతోంది. బీఆర్ఎస్ శాసనసభాపక్షం విలీనమే టార్గెట్‌గా పావులు కదుపుతున్న కాంగ్రెస్ పార్టీ? తన టార్గెట్‌ను చేరుకోడానికి డెడ్‌లైన్‌గా ఈ నెల 24ను ఎంచుకుందని తాజా సమాచారం. దీంతో బీఆర్ఎస్ పార్టీ అలర్ట్ అయింది. ఎమ్మెల్యేలు వరుసగా చేజారుతున్న పరిస్థితుల్లో శాసనసభాపక్షం విలీనమయ్యే పరిస్థితులు తెచ్చుకోకూడదనే ఉద్దేశంతో? మిగిలిన ఎమ్మెల్యేలను కాపాడుకునే మార్గాలను అన్వేషిస్తోంది. జులై 24 టెన్షన్‌తో బీఆర్ఎస్ హైఅలర్ట్‌లో ఉందంటున్నారు. ఈ నెల 24న శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆలోగా బీఆర్ఎస్ శాసనసభా పక్షాన్ని విలీనం చేసుకోవాలని టార్గెట్ పెట్టుకుంది కాంగ్రెస్ హైకమాండ్. సీఎం రేవంత్‌రెడ్డికి ఈ విషయంలో పూర్తి స్వేచ్ఛ ఇవ్వడంతో? వరుసగా ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందే ఆపరేషన్ ఆకర్ష్ ప్రారంభించినా? గత నెల రోజులుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వలసలు జోరందుకున్నాయి. ప్రస్తుతం 10 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కి బైబై చెప్పేసి? అధికార పార్టీతో చేతులు కలిపారు. వీరిపై అనర్హత వేటు వేయించాలని బీఆర్ఎస్? తమ పార్టీలో చేరిన వారు అనర్హతకు గురికాకుండా ఉండాలంటే బీఆర్ఎస్ శాసనసభాపక్షాన్ని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పావులు కదుపుతున్నాయి. గత పదేళ్లలో రెండు సార్లు ఇలా ప్రత్యర్థి పార్టీల నుంచి ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకుని కాంగ్రెస్, టీడీపీ శాసనసభా పక్షం విలీనమైనట్లు ప్రకటించారు మాజీ సీఎం కేసీఆర్. ఇప్పుడు ఆయన చూపిన మార్గంలోనే నడుస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ పెద్దలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై గురిపెట్టారు. కాంగ్రెస్ టార్గెట్ చేరుకోడానికి సమయం దగ్గరపడుతుండటంతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. గత వారం గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా, మరికొందరు ఈ లిస్టులో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ శాసనసభాపక్షం విలీనం కావాలంటే 2/3వ వంతు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరాల్సివుంది. అంటే 38 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో 26 మంది ఆ పార్టీని వీడాల్సి వుంటుంది. ఇప్పటికే 10 మంది ఎమ్మెల్యే హస్తం గూటికి చేరడంతో ఇంకా 16 మందిపై ఫోకస్ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఐతే ఈ 16 మందిని కాపాడుకోడానికి విశ్వప్రయత్నాలు చేస్తోంది బీఆర్ఎస్. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో 28 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో దాదాపు సగం మందిని చేర్చుకోవాలని కాంగ్రెస్? ఒక్కరినీ కూడా వదులుకోకూడదనే ఉద్దేశంతో బీఆర్ఎస్ వ్యూహ ప్రతివ్యూహాలు వేస్తున్నాయి. బీఆర్ఎస్ ఎంతలా ప్రయత్నించినా.. రోజుకో ఎమ్మెల్యే కారు దిగేస్తుండటంతో జులై 24లోగా ఏం జరుగుతుందనే ఆసక్తి ఎక్కువవుతోంది. వచ్చే అసెంబ్లీ సమావేశాలకు మాజీ సీఎం కేసీఆర్ హాజరుపైనా ఉత్కంఠ ఏర్పడుతోంది. అధికారం కోల్పోయిన తర్వాత కేవలం ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయడానికి మాత్రమే అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్? ఆ తర్వాత రెండుసార్లు జరిగిన అసెంబ్లీ సెషన్స్‌కు హాజరుకాలేదు. ఇప్పుడు ఆ పార్టీ శాసనసభాపక్షమే లేకుండా చేస్తామని కాంగ్రెస్ సవాళ్లు విసురుతున్న నేపథ్యంలో.. తమ ఎమ్మెల్యేలను కాపాడుకోడానికైనా మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీలో అడుగుపెడతారా? లేదా.. ఫామ్ హౌస్‌కే పరిమితమవుతారా? అన్నది సస్పెన్స్‌గా మారింది. మొత్తానికి జులై 24 టెన్షన్ బీఆర్ఎస్‌లో వణుకు పుట్టిస్తుండగా, కాంగ్రెస్ కూడా ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో రాజకీయం రక్తికడుతోంది

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఖమ్మం: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు. జిల్లాలో కురుస్తున్న వర్గాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ ఘటనలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు అప్రమత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు వైరా డివిజన్ పరిధిలోని ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, అలాగే లోలెవల్ క్యాజువేల వద్ద ప్రవాహం ఎక్కువగా ఉంటే ప్రజలు ఎవరూ వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి సిద్ధంగా ఉండాలని ఇప్పటికే పోలీస్ అధికారులకు సూచించినట్లు తెలిపారు. అధిక వర్షాల మూలంగా వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని, గ్రామాల్లోని కుంటలు, చెరువులు, వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. విద్యుత్ స్తంభాలు విరిగినా, ప్రమాదాలు పొంచి ఉన్నా అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. వర్షం కురిసేపుడు వ్యవసాయ పనుల్లోని రైతులు, పొలాల్లో పనిచేసే కూలీలు, పుశువులు, గొర్రె కాపరులు చెట్ల క్రింద ఉండరాదని.. ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాల వల్ల ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రమాదాల భారీన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని ప్రయాణికులకు సూచించారు. ఎడతెరపి లేకుండా




కురుస్తున్న వర్షాలతో జలమయమయ్యే ప్రాంతాలలో రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా విద్యుత్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ముఖ్యం గా శిథిలమైన ఇళ్లు, బావుల వద్దకు వెళ్లరాదన్నారు. కరెంటు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద, కరెంటు ప్రదేశాల్లోకి వెళ్లరాదన్నారు. అత్యవసర సమయాల్లో స్థానిక పోలీస్ అధికారులకు కాని డయల్ 100కు ఫోన్‌చేయాలన్నారు.

# బ్రతుకు దెరువు కోసం డ్రగ్స్

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ భూతాన్ని అరికట్టేందుకు పోలీసులు అనేక రకాలుగా చర్యలు తీసుకుంటున్నారు. అయినా సరే పలువురు నైజీరియన్ లు హైదరాబాద్ ను అడ్డాగా చేసుకొని డ్రగ్స్ దందా కొనసాగిస్తున్నారు. ఇటీవల నార్సింగ్ పిఎస్ పరిధిలో పోలీసులు చేదించిన డ్రగ్స్ రాకెట్ లో అనేక సంచలన విషయాలు బయటపడ్డాయి. ఈ డ్రగ్స్ దందా మొత్తం నైజీరియా టు హైదరాబాద్ వయా ఢిల్లీ బెంగళూరు గా నడిచినట్టు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఈ మొత్తం వ్యవహారంలో నైజీరియాకు చెందిన ఓనోహ బ్లెస్సింగ్ అనే మహిళను పోలీసులు అరెస్టు చేశారు. అయితే పోలీసుల రిమాండ్ రిపోర్ట్ లో ఒనూహ గురించి కీలక అంశాలు ప్రస్తావించారు. నైజీరియా నుండి వస్తున్న డ్రగ్స్ ను దేశవ్యాప్తంగా చాలా మెట్రో నగరాలకు ఈమె ద్వారానే డ్రగ్ సరఫరా అవుతున్నాయి. ఇంటర్ వరకు చదువుకున్న ఓనుహ కు ఒక తమ్ముడు ఉన్నాడు. తన తండ్రి నైజీరియాలో బస్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. కుటుంబం ఆర్థిక సమస్యలతో సతమతమవుతుంది. ఈమెకు 2017లో ఫేస్ బుక్ ద్వారా బ్లెస్సింగ్ అనే నైజీరియన్ మహిళ పరిచయమైంది. బెంగళూరులో స్థిరపడిన బ్లెస్సింగ్ స్థానికంగా ఒక బట్టల దుకాణాన్ని ఏర్పాటు చేసుకుంది. ఫేస్ బుక్ ద్వారా ఇద్దరికీ పరిచయం అయింది. తనను ఆర్థికంగా ఆదుకోవాలని ఓనుహ కోరటంతో రమ్మని చెప్పింది. అనేక ప్రయత్నాల ద్వారా వీసా పొందిన ఒనహ 2018లో బెంగళూరుకు చేరుకుంది. అక్కడ బ్లెస్సింగ్ తో కలిసి బట్టల దుకాణంలో పనిచేసింది. తనను బెంగళూరుకు రప్పించేందుకు మూడు లక్షల రూపాయలు ఖర్చు అయిందని బ్లెస్సింగ్ ఓనుహతో చెప్పింది. తన బట్టల దుకాణంలో పనిచేస్తూ వచ్చిన జీతాన్ని ఓనూహ బ్లెస్సింగ్ కు ఇచ్చేది. అదే సమయంలో మరో నైజీరియన్ ఎబూకా పరిచయం అయ్యాడు. తాను డ్రగ్స్ వ్యాపారంలో ఉన్నానని తనకు సహకరిస్తే పదివేల రూపాయల కమిషన్ ఇస్తానని చెప్పాడు. ఇదే సమయంలో బ్లెస్సింగ్ కు వివాహం కుదరటంతో ఆమె బట్టల దుకాణాన్ని క్లోజ్ చేసి నైజీరియా వెళ్ళిపోయింది. దీంతో తన ఖర్చులకు మరో మార్గం లేక డ్రగ్స్ వ్యాపారంలోకి దిగినట్లు పోలీసుల ముందు ఒనుహ ఒప్పుకుంది. తనను ఆర్థికంగా ఆదుకున్న బ్లెస్సింగ్ పేరును తన పేరు జోడించుకుంది. అలా 2018 నుండి ఎబుకతో కలిసి డ్రగ్స్ వ్యాపారంలోకి దిగింది. ఇతర దేశాల నుండి వస్తున్న డ్రగ్స్ ను ఢిల్లీకి వెళ్లి తీసుకువచ్చే బాధ్యతను ఒనుహాకు అప్పగించాడు. వెళ్లిన ప్రతిసారి తనకు కమిషన్ రూపంలో పదివేల రూపాయలు ఇచ్చేవాడు. ఈతరణంలోనే నార్సింగ్ పోలీసులకు పట్టుబడింది. ఢిల్లీ నుండి తీసుకొచ్చిన డ్రగ్స్ ను బండ్లగూడ సన్ సిటీలోని ఒక అపార్ట్మెంట్ లో డ్రగ్ పెడ్లర్ లకి డిస్ట్రిబ్యూట్ చేస్తున్న క్రమంలో పోలీసులు రైడ్ చేశారు. ఈ కేసులో మొత్తం 20 మందిని పోలీసులు నిందితులుగా చేర్చారు. వీరిలో ఏడు గురు డ్రగ్ పెడ్లర్లు కాగా 13మంది కన్స్యూమర్లుగా ఉన్నారు. వీరిలో రకుల్ ప్రీత్ సింగ్ సోదరుడు అమన్ ప్రీత్ సింగ్ కూడా ఉన్నాడు.

# రేవంత్ కు పెరిగిన గ్రాఫ్

హైదరాబాద్, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని ఈ విషయంలో రేవంత్ రెడ్డి ఇబ్బంది పడతారని విపక్ష పార్టీలు గట్టిగా నమ్ముతున్నాయి. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్ రెడ్డి వల్ల అవుతుందా అన్న ప్రశ్నలు ఎక్కువగా వినిపించాయి. కానీ రేవంత్ రెడ్డి మాత్రం.. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని పార్లమెంట్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. నిధులు లభ్యం కావడంతో ముందుగానే లక్ష రుణమాఫీ చేసేస్తున్నారు. గురువారం సాయంత్రం రైతుల ఖాతాల్లో రూ. లక్ష వరకూ జమ అవుతాయి. ఏడు వేల కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డి రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. నెలాఖరున లక్షన్నర లోపు.. వచ్చే ఆగస్టు పదిహేను లోపు రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేస్తారు. నిధుల సమీకరణపై స్పష్టమైన లక్ష్యంతో ఉండటంతో పూర్తి చేయడం పెద్ద కష్టం కాదని బావిస్తున్నారు. రెండు లక్షలు అంటే చిన్న మొత్తం కాదు. రైతు కుటుంబాలకు ఎన్నో సమస్యల పరిష్కారం చేస్తాయి. అందుకే రేవంత్ రెడ్డి ఇమేజ్ అమాంతం పెరగడం ఖాయమని అనుకోవచ్చు. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదకిగా రేషన్ కార్డునే చూస్తున్నారు. ఈ కారణంగా ఒకే కుటుంబంలో ఇద్దరు లబ్దిదారులు అయ్యే అవకాశం ఉండదు. చిన్న చిన్న సమస్యలు ఉన్నప్పటికీ మెజార్టీ రైతుల్లో .. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని అనుకోవచ్చు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మూడు నెలల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో రేవంత్ ఏమీ చేయలేకపోయారు. మిగిలిన నాలుగు నెలల సమయంలో ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తు?న్నారు. కానీ ఆయన ఉద్యోగాల భర్తీ, పరీక్షల విషయంతో పాటు శాంతిభద్రతలు..ఇతర విషయాల్లో విమర్శలు ఎదుర్కొంటున్నారు. పరీక్షలను వాయిదా వేయాలని పట్టుబడుతున్న విద్యార్థుల డిమాండ్ ను పట్టించుకోలేదు.

వారి ఆందోళనలు తీవ్ర స్థాయికి చేరాయి. అలాగే మరికొన్ని హామీల అమలు విషయంలో ఆయనపై ఒత్తిడి పెరుగుతోంది. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఇస్తామన్న నగదు తో పాటు మరికొన్ని పథకాలు అమలు చేయాల్సి ఉంది. ప్రజల్లో క్రమంగా అసంతృప్తి పెరుగుతోందన్న అంచనాలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో.. రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా గోల్ కొట్టారని అనుకోవచ్చు. రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ.. అర్హులైన వారికి మిస్ కానివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీతో తెరపైకి వచ్చేస్తున్నారు. వచ్చే నెలన్నర పాటు ఆయన ఈ జాతర నిర్వహిస్తారు. మొత్తం సమస్యలన్నింటినీ పరిష్కరించేసుకుని.. పాజిటివ్ వైబ్స్ ను పెంచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నయి. అయితే ఈ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాల్సి ఉంటుంది. లేకపోతే కొత్త సమస్యలు వచ్చి పడే అవకాశం ఉంది.

# రుణమాఫీ కోసం 400 ఎకరాల తాకట్టు

హైదరాబాద్, ఇప్పటివరకు పూర్తి చేసిన రుణమాఫీతో కాకుండా ఇంకా రూ. 24వేల కోట్లు అవసరం. నెలాఖరులో లక్షన్నర... ఆగస్టు పదిహేనులోపు రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని చెబుతున్నారు. అంటే.. మరో నెల రోజుల్లోనే రూ. 24 వేల కోట్లను సమీకరించాల్సి ఉంటుంది. దీనికి తగ్గ ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసుకుందని తెలుస్తోంది. ఆర్‌బీఐ నుంచి ప్రతి మంగళవారం తీసుకునే వెసులుబాటు ఉన్న రుణాలతో పాటు.. భూములను తాకట్టు పెట్టాలన్న ఆలోచనలో ఉన్నట్లుగా చెబుతున్నారు. ఇందు కోసం అంతర్గతంగా ప్రక్రియ జరిగిపోతోందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న అత్యంత విలువైన ఆదాయ వనరు భూములు. ఐటీ కారిడార్, ఔటర్ రింగ్ రోడ్ పక్కన ఖరీదైన భూములు ఉన్నాయి. వాటిలో అత్యంత విలువైన సుమారు 400 ఎకరాల భూములను ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలకు తాకట్టు పెట్టేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. కోకా పేట, రాయదుర్గంలో ఉన్న ఈ భూముల విలువ బహిరంగ మార్కెట్‌లో 20వేల కోట్లు ఉంటుందని అంచనా. వీటిని తాకట్టు పెట్టేందుకు ఓ మర్చంట్ బ్యాంక్ కోసం టెండర్ ప్రకటన కూడా ఇచ్చినట్లు తెలుస్తోంది. ఒక్కో ఎకరానికి గరిష్టంగా 50 కోట్లు చొప్పున 400 ఎకరాల విలువను 20వేల కోట్లుగా నిర్ణయించారు. కనీసం పదివేల కోట్లు అయిన రుణం అందుతుందని అంచనా వేస్తున్నారు. ఇలా భూములు తాకట్టు పెట్టడంపై కేటీఆర్ ట్విట్టర్ వేదికగా విమర్శలు చేసినా.. ప్రభుత్వం స్పందించలేదు. తాము భూములు తాకట్టు పెట్టడం లేదని చెప్పలేదు. ఇంత భారీ మొత్తంలో నిధులు ఎలా సేకరిస్తున్నారన్నదానిపై వస్తున్న అనేక సందేహాలకు.. పూర్తిగా కాకపోయినా.. తమ ముందున్న మార్గాలపై మంత్రి శ్రీధర్ బాబు ఓ ప్రకటన చేశారు. అదేమిటంటే సంక్షేమ పథకాలకు మూలధన సేకరణలో సెబీ రూపొందించిన సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజి విధానాన్ని వినియోగించుకుంటామని ప్రకటించారు. నిధుల సమీకరణకు సెబీ, రిజర్వ్ బ్యాంకు నిబంధనలకు లోబడి బడా పారిశ్రామిక, వాణిజ్య సంస్థల నుంచి పెట్టుబడులు ఆహ్వానిస్తామని అంటున్నారు. దీనిపై ఆయన ప్రత్యేక సమావేశం కూడా నిర్వహించారు. ఎక్విప్ దేశీ అనే పెట్టుబడుల సేకరణ సంస్థ, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి ప్రతినిధులు, ప్రభుత్వ కార్యదర్శులు ఇందులో పాల్గొన్నారు. రిజర్వ్ బ్యాంక్ నిర్దేశించిన ఆర్థిక బాధ్యత, నిర్వహణ పరిమితులకు లోబడి ఫండ్ సేకరణ జరపడానికి ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ అత్యవసరమని శ్రీధర్ బాబు చెబుతున్నారు. సంస్థలు భవిష్యత్తులో కంపెనీ లాభాల కోసం పెట్టుబడులు సమీకరించేందుకు ఐపీఓకి వెళ్తాంటాయి. ఇప్పుడు సేవాసంస్థలు కూడా తమకు కావలసిన నిధుల కోసం స్టాక్ మార్కెట్‌కి వెళ్లొచ్చు. 2019-20 సంవత్సరపు బడ్జెట్‌లో సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రతిపాదన వచ్చింది. ఎన్ఎస్ఈ, బీఎస్ఈ ఎక్స్ఛేంజిల్లో అనుమతులు పొంది ఇటీవలే ఆచరణలోకి వచ్చింది. ఉన్నతి ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ యువతకు వృత్తి విద్యల్లో శిక్షణ ఇచ్చేందుకు సోషల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదుచేసుకుంది. ఇరవై రోజుల్లోనే దానికి రూ.కోటీ 80 లక్షలు సమకూరింది. తాము కూడా రైతులకు రుణమాఫీ చేస్తున్నాం కాబట్టి.. లాభాపేక్ష లేకుండా తమ వద్ద పెట్టుబడులు పెట్టాలని ఈ విధానం ద్వారా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అనుకోవచ్చు. దీని ద్వారా పదిహేను వేల కోట్ల వరకూ సమీకరించాలని అనుకుంటోంది. ఇలా విభిన్న మార్గాలను అంచనా వేసుకుని ఖచ్చితంగా నిధులు సమకూరుతాయనే లెక్కలతో రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. ఆ కాన్ఫిడెన్స్ తోనే ముందుకు వెళ్తున్నారు. ఈ కొత్త విధానాలు ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలకు కొత్త దారి చూపిస్తాయని అనుకోవచ్చు

# ఇందిరమ్మ ఇళ్లకు గైడ్ లైన్స్

హైదరాబాద్, తెలంగాణలో ఇన్నాళ్లు రుణమాఫీపై పెద్ద చర్చ సాగింది. ఎప్పుడు ఇస్తారు. ఎవరికి ఇస్తారు. విధివిధానాలు ఏంటనే అనుమానాలు ప్రజల్లో ఉండేవి. అయితే మూడు రోజుల క్రితం విధివిధనాలు ఖరారు కావడంతో ఇప్పుడు అందరి ఫోకస్ మరో ప్రభుత్వం పథకంపై పడ్డాయి. అదే ఇందిరమ్మ ఇళ్ల పథకం. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి అర్హతలు ఏంటీ ప్రభుత్వం తీసుకొచ్చే విధివిధానాలు ఏంటనే అంశంపై విస్తృతంగా చర్చ నడుస్తోంది. అయితే ఈ విషయంలో లబ్ధిదారుడికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందని మాట గట్టిగా వినిపిస్తోంది. ఇంటి విస్తీర్ణం 400 ఎస్‌ఫ్‌టీకి ఏమాత్రం తగ్గకుండా ఉండేలా రూల్స్ ఫ్రేమ్ చేయాలని భావిస్తోంది. ప్రస్తుతానికి కనీసం 60 చదరపు గజాలు ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు వెంటనే మంజూరు చేయనుంది. ఇందులో హాల్, కిచన్, మరుగుదొడ్డి, ఒక బెడ్‌రూం ఉండేలా ప్లాన్ చేయనున్నారు. రుణమాఫీ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఇళ్ల నిర్మాణాలపై విధివిధానాలు ఖరారు చేయనున్నారు. ఇప్పటికే దీనిపై ప్రభుత్వం ఇతరరాష్ట్రాల్లో ఉన్న ఇళ్ల నిర్మాణల పాలసీలను పథకాల లబ్ధిదారుల అభిప్రాయాలను తెలుసుకుంది. ప్రత్యేక అధికారుల బృందం అక్కడ అధ్యయనం చేసి వచ్చారు. అయితే ఏ రాష్ట్రంలో కూడా ఇళ్ల నిర్మాణం ఖర్చు మొత్తం ప్రభుత్వం భరించడం లేదని... కొంతమాత్రమే ఇస్తున్నాయని నివేదికలో అధికారులు వెల్లడించారు. తెలంగాణలో తాము అధికారంలోకి వస్తే ఒక్కో ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. దీంతో ఇప్పుడు కట్టించబోయే ఒక్కో ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పటికే అమలు అవుతున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో 300 ఎస్‌ఎఫ్‌టీ కంటే తక్కువ ఉన్న ఇళ్లకు నిధులు మంజూరు చేయడం లేదు. దాన్ని కంటే ఎక్కువ ఉంటేనే నిధులు ఇస్తున్నారు. అందుకే రేవంత్ సర్కారు 400 చదరపు అడుగులను బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ పేరుతో 560 ఎస్‌ఎఫ్‌టీ స్థలంలో ఇళ్లు నిర్మించి ఇచ్చింది. అలాంటివి లబ్ధిదారులకు నిర్మించి ఇవ్వాలంటే ప్రభుత్వంపై ఆర్థిక భారం భారీగా పడనుంది. అందుకే కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ప్రజల అభిప్రాయం ప్రకారం మధ్యస్తంగా విధివిధానాలు ఖరారు చేయనున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఒకే విధానం అమలు చేయాలని భావిస్తున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రావడం ఆలస్యమవుతుందని భావించే వాళ్లు సొంతగా నిర్మించుకోవచ్చని కూడా చెప్పనుంది. గతంలో ఒకసారి ప్రభుత్వ ఇళ్ల పథకంలో లబ్ధి పొందిన వాళ్లు కూడా మరోసారి దరఖాస్తులు చేసుకున్నారు. అలాంటి వారు మొన్నటి ప్రజాపాలన కార్యక్రమంలో 80 లక్షలపైగా దరఖాస్తులు సమర్పించారు. అలాంటి వారిని ఈస్రి తప్పించాలని భావిస్తున్నారు. ఒకే గదిలో ఉంటున్న వారిని అనర్హులుగా ప్రకటిస్తారు. విశాలంగా ఉండి పైకప్పు పక్కా నిర్మాణం కాకపోతే మాత్రం వారు అర్హులు అవుతారు. అయితే ఇంకా ఇది ఫైనల్ కాదని మార్పులు చేర్పులు జరుగుతున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# కొనసాగుతున్న రుణమాఫీ సవాళ్లు...

హైదరాబాద్, తెలంగాణలో రైతు రుణమాఫీ మొదలైంది. గురువారమే మొదటి విడతగా రూ.లక్షలోపు రైతు రుణాలను ప్రభుత్వం మాఫీ చేయడం కోసం నిధులను విడుదల చేసింది. ఆగస్టు నెలాఖరులోపు రూ.2 లక్షల రుణాలను కూడా మాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రకటించారు. అయితే, ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే గతంలో చేసిన సవాలు తెరపైకి వచ్చింది. రైతు రుణమాఫీ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హరీశ్ రావుపై పరోక్షంగా రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. "ఆ రోజు సవాల్ విసిరిన వారికి ఒకటే చెప్తున్నా.. మిమ్మల్ని మేం రాజీనామా చేయాలని కోరబోం. ఎందుకంటే మీరు ఎలాగూ పారిపోతారు. కానీ ఇకనైనా కాంగ్రెస్ మాటిస్తే నిలబెట్టుకుంటుందని ఒప్పుకోండి. రాజకీయ ప్రయోజనాల కోసం మీలాంటి మోసపూరిత మాటలు గాంధీ కుటుంబం చెప్పదని మీరు గుర్తు పెట్టుకోవాలి" అని రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఇక దీనిపై మాజీ మంత్రి హరీశ్ రావు స్పందించారు. "సీఎం రేవంత్ రెడ్డి గారూ! తెలంగాణ ఉద్యమ సమయంలో పదవికి రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయింది తమరు. కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించి, వెన్నుచూపి పారిపోయింది తమరు. రేవంత్ రెడ్డి గారు, నిరంతరంగా పారిపోయిన చరిత్ర నీది, అనునిత్యం ప్రజల పక్షాన నిలిచిన చరిత్ర నాది. పదవుల కోసం మీరు పెదవులు మూసుకొని కూర్చుంటే, మంత్రి, ఎమ్మెల్యే పదవులను సైతం తృణప్రాయంగా భావించి రాజీనామా చేసిన చరిత్ర నాది. నాకు పదవులు కొత్త కాదు, రాజీనామాలు కొత్త కాదు. ప్రజలకు, రైతులకు, పేదలకు, అణగారిన వర్గాలకు నా వల్ల మంచి జరుగుతుంది అంటే నేను ఎన్నిసార్లు పదవులకు రాజీనామా చేయడానికైనా వెనుకాడను. మరోసారి చెబుతున్నా, ఆగష్టు 15 వరకు రాష్ట్రంలోని రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు (అందులోని 13 హామీలు) సంపూర్ణంగా అమలు చేసి చూపించు. నేను రాజీనామాకు సిద్ధం. చేయని పక్షంలో నువ్వు సిద్ధమా..?" అని హరీశ్ రావు సవాలు విసిరారు.

# 21న పెద్దపల్లి ఆర్. కే గార్డెన్ లో అంబేద్కర్

## ఆలోచన విధానం పై అవగాహన సదస్సు

కమాన్ పూర్: ఈ నెల 21 న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్. కే గార్డెన్ లో రాజ్యాంగ నిర్మాత డా, బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం పై నిర్వహించనున్న అవగాహన సదస్సును విజయవంతం చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం "శిక్షణ తరగతులు" కరపత్రాలను ఆవిషరించారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా పెద్దపల్లి ఎమ్మెల్యే సి. హెచ్ విజయ రమణారావు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కో ఆర్డినేటర్ ఎస్. వరుణ్ కుమార్, జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపెల్లి బాపయ్య, రాష్ట్ర అధ్యక్షులు కడారం వినయ్ కుమార్, కొంకటి లక్ష్మీనారాయణ, పెద్దపల్లి డీ. సీ. పి ఎం. చేతన, టి ఎన్. జీ. వో జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్, మగ్గిడి వెంకట నర్సయ్య, రేణికుంట్ల ప్రవీణ్, బొంకూరి సుదర్శన్, లింగమల్ల శంకరయ్య, గొర్రె రమేష్లతో పాటు ప్రధాన వక్తలుగా కదిరే కృష్ణ, కొమ్ము రమేష్, అంకని బాను, తగరం శంకర్ లాల్, ఆసంపల్లి శ్రీనివాస్ లు హాజరు కానున్నాన్నట్లు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లాలోని అన్నీ మండలాల నుండి అన్నీ గ్రామాలలో నుండి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.



ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమాన్ పూర్ మండల అధ్యక్షులు అంబటి కనకయ్య, సభ్యులు నక్క శంకర్, దాసరి రామస్వామి, పొనగంటి రాజనర్సు, గోడిసేల స్వామి, దాసరి రాంచంద్రం, పొనగంటి రవి, పంతకాని రవి, పొట్ల సతీష్, అగ్గిమల్ల నర్సయ్య, పొనగంటి లింగమూర్తి, మట్ట శంకర్, మాదాసు చిన్న లింగయ్య, భూపెల్లి మల్లేష్ లు పాల్గొన్నారు.

# తెరుచుకున్న భాండాగారం...

భువనేశ్వర్: పూరీ జగన్నాథుడి అమూల్య నిధి భద్రపర్చి ఉన్న రత్న భాండార్ ను అధికారులు జూలై 19 గురువారం మరోసారి తెరిచారు. 46 ఏళ్ల తర్వాత ఆదివారం తొలిసారి రత్నభాండాగారాన్ని తెరిచిన అధికారులు గురువారం మరోసారి తలుపులు తెరిచారు. రహస్య గదిని తెరిచే ముందు పర్యవేక్షక కమిటీ ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగన్నాథుడి దర్శనం చేసుకున్న తర్వాతే మరోసారి రత్నభాండాగారాన్ని తెరిచారు. రహస్య గదిలో ఉన్న పెట్టెలోని ఆభరణాలను ఆలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి...ఈ ప్రక్రియ మొత్తం పూర్తైన తర్వాత ఆభరణాలను వేరేచోటుకి తరలించనున్నారు. జగన్నాథుడి దర్శనాన్ని భక్తులు రెండు అంచెల్లో చేసుకుంటారు. కొన్నిసార్లు నాట్యమండపం దగ్గరే భక్తులను ఆపేస్తారు. మరికొన్నిసార్లు జగన్మోహనం వరకూ పంపిస్తారు. ఆ పక్కనే రత్నభాండారం ఉంది. ఇక్కడ మూడు చాంబర్లుంటాయి. మొదటి చాంబర్లో...రెగ్యులర్ గా స్వామివారికి వినియోగించే నగలుంటాయి. ఏడాదికి ఐదుసార్లు వీటిని స్వామివారికి అలకరిస్తుంటారు. భాండార్ అధిపతి దగ్గర ఈ తాళం ఉంటుంది. రెండో చాంబర్లో.. తలుపుకి మూడు తాళాలుంటాయి. ఓ తాళం గజపతి మహారాజుల దగ్గర, రెండో తాళం భాండార్ అధికారి దగ్గర, మూడో తాళం కలెక్టర్ ఆఫీసులో ఉంటుంది..ఈ మూడు తాళాలతో ఒకేసారి తెరవాలి. దీనికి ప్రభుత్వ అనుమతి కావాలి.. 1978లో ఆఖరిసారిగా తెరిచి లెక్కించారు.. 70 రోజుల పాటూ లెక్కించి ఆ లిస్టు ప్రిపేర్ చేశారు. అప్పటి నుంచి మూడేళ్లకోసారి తెరవాలని అనుకున్నారు కానీ మళ్లీ తెరవలేదు. 2018లో కోర్టు, పురావస్తు శాఖ కూడా తెరవాలని చెప్పడంతో ఓ తాళం పోయిందన్నారు. రీసెంట్ గా జరిగిన బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ రత్న భాండార్ తెరిచారు. 46 సంవత్సరాల తర్వాత తెరిచారు. బయట గది పర్యవేక్షణ ముగించి ఆభరణాలను అక్కడి నుంచి తీసేసి ఖాళీ చేశారు. లోపల గది తెరిచేందుకు ప్రయత్నించి ప్రయత్నించి చివరకు విరగ్గొట్టి లోనికి ప్రవేశించినట్లు సీఏవో మరోసారి గుర్తు చేశారు. అయితే ఆ రోజు సమయం సరిపోవకపోవడంతో ఆభరణాల తరలింపు ప్రక్రియ చేపట్టకుండా ఆపేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన మార్గదర్శకాల ప్రకారం బయట, లోపల గదుల్లో ఉన్న ఆభరణాల తరలింపు పూర్తయ్యాక...మరమ్మతుల కోసం భారత పురావస్తు శాఖకి అప్పగిస్తారు. పురావస్తు శాఖ మరమ్మతులు పూర్తి చేసిన తర్వాత.. తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న ఆభరణాలను తిరిగి రత్నభాండాగారంలోకి చేర్చేస్తారు.జగన్నాథుడి సంపద గురించి ఆలయంలో...జయవిజయుల ద్వారం పక్కన గోడపై ఓ శాసనం ఉంటుంది. 1466లో ఎన్నో దండయాత్రల తర్వాత గజపతి రాజులు అంతులేని సంపద ఆలయానికి తీసుకొచ్చారని ఆ శాసనంలో ఉంది. ఆ తర్వాత ఎందరో మహారాజులు జగన్నాథుడికి భారీ సంపదను సమకూర్చారు. ఇంకా పూరీ ఆలయంలో అనంతమైన సంపద ఉందని చెబుతూ ఎన్నో శాసనాలున్నాయి. ప్రస్తుతానికి ఆభరణాలు వేరేచోటుకి తరలించి...రత్నభాండాగారం మరమ్మతులు పూర్తైన తర్వాత తిరిగి ఆభరణాలను అక్కడే భద్రపరచనున్నారు...

# ఆ సర్క్యులర్ పై ప్రభుత్వం పునరాలోచన చేయాలి.

### కొందరికి శాపంగా మారిన సర్కులర్

### సర్కులర్ తో ధికారులకు కాసుల పంట

వరంగల్: గత ప్రభుత్వం ఇచ్చిన 257 సర్కులర్ పై ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా కొత్త నిబంధనలు తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలో వచ్చిన ఆ సర్కులర్తో ప్రజలు ఎన్నో రకాలైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దాని మూలంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూములుకొన్నా పేద మధ్యతరగతి ప్రజలు కోలుకోలేకుండా పోతున్నారని, వారి ఆశలను సమాడిచేసి ఆర్థిక భారాన్ని మిగిల్చి అయోమయానికి గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.2019 సంవత్సరంలో జి2. 257 సర్కులర్ను స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ విడుదల చేసింది.మరో ఏడాది అనంతరం 29. 12 . 2020 ఆ సర్కులర్లో కొన్ని మార్పులు చేస్తూ కొత్త సర్కులర్ ను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. దాంతో తెలంగాణలోని స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో పనిచేస్తున్న అధికారులకు కొత్త తలనొప్పులు తెచ్చి పెట్టిందని సంబంధిత శాఖలో పనిచేస్తున్న అధికారులు వాపోతున్నారు. ఆ సర్కులర్ లో పేర్కొన్న విధంగా క్షేత్రస్థాయిలో పనులు జరగకపోవడం వల్ల అధికారులు, ప్రజలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ సర్కులర్ లో పేర్కొన్న విధంగా ఆయా సబ్ రిజిస్ట్రేషన్ల పరిధిలో ఏర్పాటు చేయబడుతున్న కొత్త వెంచర్ల లోని ప్లాట్లు మినహా మిగతా అన్ని రకాల రిజిస్ట్రేషన్లు చేయవచ్చునని పేర్కొన్నారు.ఐతే గతంలో సబ్ రిజిస్ట్రేషన్ల పరిధిలో క్రయవిక్రయాలు జరిగి రిజిస్ట్రేషన్ చేసుకున్న వాటిలో అమ్మకాలు కొనుగోలు జరగకుండా ఉన్న నిబంధన ఏదీ లేదని ఆ సర్కులర్లో లేదని సంబంధిత అధికారులు అంటున్నారు.ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు,మధ్య తరగతి ప్రజలు తమకు చెందిన భూముల్లో కొంత భాగాన్ని అమ్ముకోవడానికి అవకాశం లేకుండా ఆ సర్కులర్ తమ పాలిట కుదిబండగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆ సర్కులర్ పై ఇప్పటి ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రజలకు మేలైన విధంగా కొత్త నిబంధనలు తీసుకురావాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గత ప్రభుత్వం అర్థంపర్థం లేకుండా తెచ్చిన సర్కులర్ జి 2 ,257 ను రద్దుచేసి పేద మధ్య తరగతి ప్రజలతోపాటు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న వారికి దోహదపడే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

శాపంగా మారిన సర్కులర్ ను రద్దు చేయాలి. గత తెలంగాణ ప్రభుత్వం అర్థంపర్థం లేకుండా తీసుకువచ్చిన జి2, 257 సర్కులర్ రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు.కొందరి పాలిట శాపంగా మారిన దాన్ని జిల్లా ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. వరంగల్ జిల్లాలోని వివిధ సబ్ రిజిస్ట్రేషన్ల పరిధిలో భూములను కొనుగోలు రిజిస్ట్రేషన్ చేసుకొన్నావారు ప్లాట్లుగా మార్చి అమ్ముకోవాలనుకుంటున్న వారికి ఆ సర్కులర్ ప్రమాదకరంగా మారి ఆర్థికంగా తీవ్రమైన నష్టాలు మిగిలిస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఆ సర్కులర్ మూలంగా భూములు అమ్ముకోలేకపోతున్నామని దాంతో తమ కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఆ సర్కులర్లో ఎక్కడ గతంలో క్రయవిక్రయాలు జరిపి రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాటిలో కొంత భాగాన్ని అమ్ముకోవద్దన్న నిబంధన ఏది లేదని ప్రజలు అంటున్నారు. అయినప్పటికీ ఆయా సబ్ రిజిస్ట్రర్లు ఆ సర్కులర్ ను అడ్డం పెట్టుకొని తమ భూములను అమ్మకాలు చేపట్టకుండా అడ్డుపడుతూ కాసులు దండుకుంటున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా తెలంగాణలోని కొత్త ప్రభుత్వం జి 2. 257 మార్చి మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిబంధనలు మార్చాలని ప్రజలు కోరుతున్నారు. దీన్ని సాకుగా తీసుకున్న జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్లు తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తూ కాసులకు కక్కుర్తి పడుతున్నారని విమర్శలు నెలకొన్నాయి. కొత్త వెంచర్లలో కూడా రిజిస్ట్రేషన్ చేస్తూ డబ్బులు దండుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. కొందరికి కాసుల పంట పండిస్తుండగా పేద మధ్యతరగతి ప్రజలకు శాపంగా మారిన ఆ నిబంధనను మార్చి వేయాలని ప్రజలు తెలంగాణ డిమాండ్ చేస్తున్నారు.

# సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్..

### ప్రజా సమస్యలు సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించాలి

రాజన్న సిరిసిల్ల: సంక్షేమ పథకాల అమలులో అధికారుల పాత్ర కీలకం అని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులడు జాటోతు హూస్సెన్ అన్నారు. గురువారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హూస్సెన్ సమీక్షృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు ముందుగా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులను జిల్లా కలెక్టర్ సాదరంగా స్వాగతించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను, విద్య, వైద్యం సంక్షేమ రంగంలో ఎస్టీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను జిల్లా కలెక్టర్ వివరించారు.జిల్లాలోని ఎస్టి ప్రజలకు తమ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలను ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా సంక్షేమ అధికారి, విద్యా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఎక్సైజ్, డి.అర్.డి. ఓ .పంచాయతీ , శాఖల అధికారులు ,రుణాల పై లీడ్ బ్యాంకు మేనేజర్ వివరించారు.ఈ సందర్భంగా.. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులడు జాటోతు హూస్సెన్ మాట్లాడుతూ. గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా కృషి చేసేందుకు ఎస్టి కమిషన్ పనిచేస్తుందని, గిరిజనులకు ఇబ్బందులు కలిగితే ఎంత వారినైనా శిక్షించే అధికారం కమిషన్ కు ఉందని అన్నారు.ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు గ్రామ స్థాయిలో మండల స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఇక నుంచి కమిషన్ ప్రతి మూడు నెలలకు ఒకసారి క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తుందని, దేశవ్యాప్తంగా వ్యక్తిగతంగా పర్యటిస్తూ గిరిజనుల జీవితాలు పురోగతి కలిగించేందుకు కృషి చేస్తామని అన్నారు.గిరిజన సంక్షేమ వసతి గృహాల స్థితిగతులపై సమీక్షించిన కమిషన్ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాల్సి ఉ ంటుందని, అవసరమైన చిన్న చిన్న మరమ్మత్తులు కింది స్థాయిలో చేసుకోవాలని అన్నారు.పంచాయతీరాజ్ శాఖ పై సమీక్షిస్తూ గిరిజనులు అధికంగా ఉన్న గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం అవసరమైన ట్రైనింగులు, గ్రామీణ యోజన పథకం కింద చేపట్టాలని సూచించారు. గిరిజనులకు హక్కుగా రావాల్సిన పోడు పట్టా భూములు అర్హత మేరకు పకడ్బందీగా సర్వే నిర్వహించి పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.అనంతరం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుల జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలు ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి జనార్దన్ ,సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్ ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన

### -మాట ఇచ్చినం..నిలబెట్టుకున్నాం

### -రుణ మాఫీ చరిత్రాత్మక నిర్ణయం

### -రైతు పక్షపాతి దుద్దిల్ల శ్రీధర్ బాబు

### -కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దుద్దిల్ల శ్రీనుబాబు

మంథని : రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తున్నదని, ఇచ్చిన మాట నిలబెట్టుకుని రుణమాఫీ చేయడం చరిత్రాత్మక నిర్ణయం అని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు అన్నారు. గురువారం మంథని అంబేద్కర్ చౌరస్తాలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా రైతులందరితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఐటి, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పాలాభిషేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దుద్దిల్ల శ్రీను బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ప్రస్తుత ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి,తెలంగాణ రాష్ట్ర మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా దుద్దిల్ల శ్రీధర్ బాబు ,ప్రస్తుత రాష్ట్ర సిఎం.పిసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి వరంగల్ డిక్లరేషన్ సభ లో రాహుల్ గాంధీ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు గురువారం మొదటగా లక్ష రూపాయలు వరకు రుణమాఫీ చేయడం జరుగుతుందని అన్నారు.భారతదేశంలోనే ఒకే సారి రుణమాఫీ చేయడం, ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయమని, ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆనాడు మేనిఫెస్టో చైర్మన్ గా శ్రీధర్ బాబు ఉండి రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా మేనిఫెస్టోలో రెండు లక్షల వరకు రుణమాఫీ అంశాన్ని పొందుపరచారని గుర్తు చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న కూడా ఇచ్చిన మాట కోసం రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని రైతులు మా మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని అన్నారు.రైతే రాజు చేయలన్నదే మా లక్ష్యం అని అన్నారు. రానున్న రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తామని అన్నారు. ఈ ప్రాంత రైతులందరి తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, మాజీ సర్పంచ్ ఓడ్నాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కూల సురేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా సురేష్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీపతి బానయ్య, మాజీ ఎంపీపీ కొండా శంకర్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు బూడిద శంకర్,ఆకుల కిరణ్, గోటికార్ కిషన్ జీ, కుడుదుల వెంకన్న, తోకల మల్లేష్,ఎరుకల ప్రవీణ్, చంద్రు రాయమల్లు, పెరవేణ లింగయ్య యాదవ్, నాంపల్లి సతీష్, కేక్కర్ల సందీప్ గౌడ్, గుండా రాజు, సదానందం యాదవ్, ఆరెల్లి కిరణ్, సింగిల్ విండో డైరెక్టర్లు రావికంటి సతీష్, కొత్త శ్రీనివాస్ లతో పాటు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రైతు రూణాల మాఫి ప్రక్రియ వేగంగా పూర్తి చెయ్యాలి

సిద్దిపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతురూణమాఫీ ప్రక్రియ మొదటి విడతలో 1లక్ష రూపాయల లోపు లోన్ తీసుకున్న రైతు రూణాల మాఫి ప్రక్రియ వేగంగా పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి బ్యాంకు అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో గల వివిద బ్యాంకు అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.

జిల్లాలో 53,128 రైతుల ఖాతాల్లో 1లక్షరూపాయల రూణ మాఫీ అవుతుందని తెలిపారు. ఈ రుణమాఫీ 12-12-2018 నుండి 9-12-2023 మద్య కాలంలో తీసుకున్న రైతులకు మాత్రమే వర్తిస్తుంది. రైతులు గాబారా పడకుండా ప్రతి మండల కేంద్రాలలో గ్రీవెన్స్ రిట్రెసల్ సెంటర్ ఏర్పాటు చెస్తున్నట్లు అందులో ఏఓ, ఏఈఓ లు సెంటర్ లలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వివరాలను అందిస్తారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం రేషన్ కార్డు కుటుంబంలో ఉన్న సభ్యుల గుర్తింపు కోరకు మాత్రమే. కాని రేషన్ కార్డు లేని ఈ రుణమాఫీ కి ఆర్హులైన రైతుల పాస్ బుక్ ఆధారంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి వారి వివరాలను సేకరించాలని వ్యవసాయ శాఖ అధికారులకు తెలిపారు. రోజు వారిగా బ్యాంకు లో రూణాలు మాఫీ అయిన వివరాలను సేకరించి తనకు అందివ్వాలని ఎల్డిఎం కి తెలిపారు. బ్యాంకు ల వద్ద రైతులు ఆందోళనకు గురికాకుండా క్రమశిక్షణ పాటించడం కోసం పోలిస్ బందోబస్తు మరియు పోలిస్ పికెటింగ్ ఏర్పాటు చెయ్యాలి. రైతులు సమ్యయనం పాటించీ ప్రతి బ్యాంకు అధికారులను కలిసి క్రాప్ లోన్ రిన్వెల్ చేసుకునేందుకు బ్యాంకు అధికారులకు సహకరించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకు అధికారులకు సహకారం అందించాలని, ఎలాంటి సమస్యలు ఎదురైన జిల్లా అగ్రికల్చర్ అధికారి, ఎల్డీఎం అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అందరూ అధికారుల సమన్వయం పాటించి లక్ష రైతు రుణమాఫీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎల్డిఎం హరిబాబు, డిఎఓ మహేష్, యుబిఐ, ఎపిజీవిబి ఆర్ ఎంలు వికాస్ ఉదయ్ కిరణ్, మెదక్ డిసిసిబి డిజిఎం విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అందేలా కట్టుదిట్టమైన చర్యలు

### - ప్రతి కుటుంబం ప్రామాణికంగా 2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపు

### - రైతు రుణమాఫీపై బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పథకం మన జిల్లాలో అర్హులైన ప్రతి రైతుకు వర్తించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రైతు రుణ మాఫీపై బ్యాంకర్లు, వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ప్రకారం ప్రతి రైతు కుటుంబానికి 2 రెండు లక్షల వరకు అసలు, వడ్డీ మాఫీ అవుతుందని అన్నారు. రేషన్ కార్డు రైతు రుణమాఫీ పథకం అమలుకు తప్పనిసరి కాదని, రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు ఒక ప్రామాణికంగా మాత్రమే రేషన్ కార్డును వినియోగిస్తున్నామని, భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ పథకం అమలు అవుతుందని, ఈ అంశం పట్ల రైతులలో ఉన్న సందేహాలను నివృత్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

12 డిసెంబర్ 2018 నుంచి 9 డిసెంబర్ 2023 వరకు రైతులు నూతనంగా తీసుకున్న రుణాలు, రెన్యువల్ చేసుకున్న రుణాలు అసలు, వడ్డీ కలిపి 2 లక్షల రూపాయల వరకు ప్రతి రైతు కుటుంబానికి మాఫీ జరుగుతుందని, రైతు కుటుంబానికి రెండు లక్షల కంటే అధికంగా రుణం ఉన్నట్లయితే కుటుంబంలోని మహిళ పేరు పై రుణాలు నిబంధనల మేరకు ముందుగా మాఫీ అవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. రైతు రుణమాఫీ సొమ్ము ప్రభుత్వం జమ చేసిన వెంటనే బ్యాంకులు లోన్ ఖాతా నుంచి సంబంధిత సొమ్మును రైతుల సేవింగ్స్ ఖాతాలోకి బదలాయింపు చేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాల బ్యాంకులు, డీసీబీ పూల్ కు వచ్చే రుణ మాఫీ సొమ్ము సంబంధిత రైతులకు చేరేలా వ్యవసాయ విస్తరణ అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించా రు. రుణమాఫీ పథకంపై రైతులు ఫిర్యాదులను నమోదు చేస్తే 30 రోజులలో పరిష్కరించడం జరుగుతుంద ని, మన జిల్లాలో ఫిర్యాదుల నమోదు కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ సైతం ఏర్పాటు చేశామని, రుణమాఫీ పథకంపై రైతులు తమ సందేహాలను 18005995459 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు.

రుణమాఫీకి సంబంధించి వచ్చే ప్రతి ఫిర్యాదు జాబితా రూపొందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. రుణమాఫీకి సంబంధించి జారీ చేసిన ఆదేశాలు క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేసి ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా సజావుగా ప్రక్రియ జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న సాగు పనులపై కలెక్టర్ వ్యవసాయ అధికారులతో సమీక్షించారు. క్రాప్ బుకింగ్ ప్రక్రియపై వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పూర్తిస్థాయిలో బుకింగ్ జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. నాట్లు వేసేందుకు అవసరమైన మేర ఎరువుల స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని, మండల స్థాయిలో అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయా చెక్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతు భీమా పథకం క్రింద సంబంధిత రైతు కుటుంబాలకు పది రోజుల కంటే ఆలస్యం కాకుండా లబ్ధి చేకూరేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రుణమాఫీ టోల్ ఫ్రీ నెంబర్ 18005995459 ను జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఎల్.డి.ఎం.వెంకటేష్, బ్యాంకర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓసీపీ-2 ప్రమాద బాధిత కుటుంబాలను సింగరేణి సంస్థ అన్ని విధాలుగా ఆదుకోవాలి

### -కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అండగా ఉంటుంది

### -ప్రమాద బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించిన దుద్దిల్ల శ్రీను బాబు

మంథని: ఆర్-3 పరిధిలోని ఓసీపీ-2లో మట్టికుప్పలు మీదపడి ఫిట్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ మజ్దూర్ విద్యసాగర్ అనే ఇద్దరు కార్మికులు మృతిచెందడం బాధాకరమని, వారి కుటుంబాలను సింగరేణి సంస్థ అన్ని విధాలుగా ఆదుకోవాలని ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు అన్నారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మిక కుటుంబ సభ్యులను గురువారం గోదావరిఖని ఏరియా హాస్పిటల్ లో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్,కనీస వేతనాల సలాహా మండలలి ఛైర్మెన్ జనక్ ప్రసాద్ లతో కలిసి శ్రీను బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మరో కార్మికునికి తీవ్ర గాయాలు కాగా ఆయనకు సైతం ఆసుపత్రి లో పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ పైప్లాన్ మరమ్మతులు చేస్తుండగా మట్టికుప్పలు మీద మృతిచెందడం బాధకరమన్నారు. బార్డర్ లో సైనికులతో సింగరేణి కార్మికులు సమానమని,బార్డర్ లో వాళ్లు మన దేశాన్ని కాపాడితే ఇక్కడ మనకు సింగరేణి కార్మికులు వెలుగునిస్తున్నారన్నారు. అక్కడున్న సింగరేణి సంబంధిత అధికారులతో మాట్లాడి కార్మిక కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని శ్రీను బాబు అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**